కర్నూలు | నంద్యాల

వార్త

24 సెప్టెంబర్, 2024 మంగళవారం పేజీలు 4


## శ్రీశైలం దేవస్థానంలో బారిగా.. ఉద్యోగులు బదీలీలు

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్23, ప్రభాతవార్త**

శ్రీశైలదేవస్థానంలో విధులను నిర్వర్తిస్తున్న శాశ్వత ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం బారిగా బదీలీలు చేప్పట్టింది. ఈక్రమంలోనే శ్రీశైలదేవస్థానంలో సహయ కార్యనిర్వహణాదికారిగా పనిచేస్తున్న యం.హరిదాసును మహనందీశ్వర స్వామివారి దేవస్థానంకు, ఐ.ఎన్.వి మొహన్‌ను నిటికంటి ఆంజనేయ స్వామివారి దేవస్థానం కసాపురంకు, బి.మల్లికార్జున రెడ్డిని శ్రీకాళహస్తిశ్వరస్వామివారి దేవస్థానంకు, జి.స్వాములును స్వయంబు శ్రీ వరసిద్ధివినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకంకు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు గా పనిచేస్తున్న వి.రామకృష్ణను వీర వెంకట సత్యనారయణ స్వామివారి దేవస్థానం అన్నవరంకు, మురళీధర్‌రెడ్డిని శ్రీకాళహస్తిశ్వరస్వామి వారి దేవస్థానంకు, పర్యవేక్షకులు పి.దేవికను శ్రీమహనందీశ్వరస్వామివారి దేవస్థానం మహనందికి, కె.సాయికుమారిని శ్రీకాళహస్తిశ్వరస్వామివారి దేవస్థానంకు, డి.స్వర్ణలతను శ్రీమాతకాద్రి లక్ష్మినరసింహస్వామివారి దేవస్థానంకు, సీనియర్ అసిస్టేంట్ డి.మల్లికార్జునుడును శ్రీకాళహస్తిశ్వరస్వామివారి దేవస్థానంకు, యం.రవికుమార్‌ను శ్రీమద్దిలేటి నరసింహ స్వామివారి దేవస్థానంకు, కె.జగదీశ్వరరెడ్డిని శ్రీమహనందీశ్వర స్వామివారి దేవస్థానంకు, పి.సుబ్బారెడ్డిని శ్రీమహనందీశ్వర స్వామివారి దేవస్థానంకు, వి.వెంకటలక్ష్మి జూనియర్ అసిస్టేంట్ శ్రీమహనందీశ్వరస్వామివారి దేవస్థానంకు, కె.అనురాధను శ్రీమహనందీశ్వరస్వామివారి దేవస్థానంకు, ఎస్.లోకేశ్వరప్పను శ్రీమహనందీశ్వరసా ్వమివారి దేవస్థానంకు, కె.నాగేంద్రను శ్రీమద్దిలేటి నరసింహస్వామివారి దేవస్థానంకు , కె.శ్రీనివాస ప్రసాద్‌ను శ్రీమహనందీశ్వరస్వామివారి దేవస్థానంకు, జి.మునిరత్నంను స్వయంబు శ్రీ వరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంకు, ఈ.మల్లిక్‌రాజాను శ్రీమాతకాద్రీ లక్ష్మినరసింహస్వామి వారి దేవస్థానంకు, పి.దిలీప్‌కుమార్‌ను శ్రీమద్దిలేటి నరసింహస్వామివారి దేవస్థానంకు, ఎ.సర్వేస్వరుడు డ్రాప్స్ మేన్‌ను శ్రీకాళహస్తిశ్వరస్వామివారి దేవస్థానంకు బదీలీలు చేయడం జరిగింది. కాగా పెద్ద సంఖ్యాలో ప్రభుత్వం బారి సంఖ్యాలో బదీలీలను నిర్వహించడంపై ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. బదీలీలు అయిన అధికారులు స్థాన చలనం చేసేందుకు సన్నద్ధం అవుతున్నారు.



## నగర పాలక కమిషనర్‌కు.. వినతుల వెల్లువ..!

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

ప్రజల వినతుల పరిష్కారంలో అయా విభాగాల అధికారులు అలసత్వం ప్రదర్శించకూడదని నగర పాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అధికారులను అదేశించారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కమిషనర్ 21 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆరోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, మేనేజర్ ఎన్ చిన్నరాముడు, ఆర్‌ఓ జునైద్, టీడ్కో అధికారి పెంచలయ్య, టిపిఆర్‌ఓ వెంకటలక్ష్మి, ఎసిపి మంజులత, డిపిఓ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రజాపరిష్కార వేదికలో వచ్చిన కొన్ని అర్జీలు 39వ వార్డు శ్రీనివాసనగర్ నందు అసంపూర్తిగా ఉన్న రహదారిని పూర్తిచేయాలని స్థానికులు జె నాయుడు, డి సుబ్బారెడ్డి కోరారు. జోహాపురం ప్రభుత్వ వాహన డ్రైవర్ అసోసియేషన్ కాలనీలో రహదారి నిర్మాణం చేపట్టాలని అసోసియేషన్ సభ్యులు మురళీ, భాస్కర్‌లు కోరారు. తమ తొమ్మిది నెలల వేతన బకాయిలను చెల్లించాలని క్లాప్ ఆటో డ్రైవర్స్ షఫి, సుధాకర్, వేణు తదితరులు కోరారు. తమ కాలనీలో తాగునీటి పైపులైన్ ఏర్పాటు చేయాలని చెన్నమ్మసర్కిల్ సమీపంలోని పంచరత్న కాలనీ వాసులు టి నాగలక్ష్మి, సి శేషయ్య, ఎం ఈశ్వరయ్య, రామకృష్ణలు కోరారు.



## పేదల ఆకలిని తీర్చేందుకే.. అన్న క్యాంటీన్ల ఏర్పాటు

**- అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5 రూపాయలకే నాణ్యమైన, రుచికరమైన ఆహారం**

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**

ఫోటో 23, ఎన్‌డిఎల్ 03: అన్నక్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి టీజీ భరత్

కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త: పేదల ఆకలి తీర్చేందుకే అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేసి నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని రూ.5లకే మూడుపూటల అందిస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ వద్ద, స్థానిక పాత బస్టాండ్ వద్ద కొండారెడ్డి బురుజు సమీపంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. కర్నూలు నియోజకవర్గంలో పేదలకు అవసరమైన ప్రదేశాలల్లో మూడు అన్న క్యాంటీన్లు ఏర్పాట్లు చేశామని ఇందులో 2 అన్నక్యాంటీన్లు సోమవారం ప్రారంభించామని తెలిపారు. త్వరలో ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మరోక అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తామన్నారు. పేద ప్రజలకు కడుపు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నక్యాంటీన్ల ద్వారా కేవలం 5 రూపాయలకే నాణ్యతతో కూడిన అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందజేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో అన్నక్యాంటీన్లను తీసివేయడంతో పేద ప్రజలు చాల ఇబ ్బంది పడ్డారన్నారు. ప్రజలకు మేలు చేకూరేవిధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మంచి ప్రభుత్వమని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టరు రంజిత్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు కర్నూలు నగరంలో 5 అన్నక్యాంటీలను ఏర్పాటు చేస్తున్నామని ఇప్పటి వరకు 4 అన్నక్యాంటీన్లను ప్రారంభించామని తెలిపారు. అవసరమైన పనుల కోసం నగరానికి వచ్చే పేదలకు అన్నక్యాంటీన్ల ద్వారా 5 రూపాయలకే ఆహారం అందించడం ద్వారా ఆకలి తీర్చడంతో పాటు డబ్బు ఆదా అవుతుందన్నారు. అన్నక్యాంటీన్లను ప్రారంభించిన అనంతరం మంత్రి, కలెక్టరు స ్వయంగా ప్రజలకు అల్పాహారాన్ని వడ్డించడంతో పాటు వారితో కలిసి అల్పాహారాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను అదేశించారు. కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూటౌన్ పోలీస్‌స్టేషన్ పక్కనున్న ఎస్పీగారి క్యాంపు కార్యాలయంలో ఎస్పీ బిందుమాదవ్ సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమానికి ఈరోజు మొత్తం 133 ఫిర్యాదు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని హైదరాబాద్‌కు చెందిన బెస్ట్‌గ్రూప్ అఫ్ సర్వీసెస్ కన్సల్‌టెంట్ నుండి కాల్ చేస్తున్నామని నాకు ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి హైదరాబాద్ ఆమెజాన్ ఫార్మసీ, పార్సల్ సర్వీసులో నెలకు రూ.30వేలు అని చెప్పి ఉద్యోగంలో చేర్పించారు. కొద్దిరోజులు పార్శిల్ సర్వీసులో ఉద్యోగం చేయించుకున్న తరువాత బోనాల పండుగ సెలవులకు ఇంటికి పంపి తరువాత వెళ్లితే ఉద్యోగం ఏమిలేదని పనిచేయించుకున్న రోజులకు డబ్బులు ఇవ్వకుండా కర్నూలుకు తిరిగి పంపించి మోసం చేశారని కర్నూలు ఉద్యోగనగర్‌కు చెందిన చిన్న కృష్ణ ఫిర్యాదు చేశారు. నా పొలంలోకి ప్రతాప్‌రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా ప్రవేశించి రియల్ ఏస్టేట్ వ్యాపారం చేస్తు నా పొలంలోకి వెళ్లకుండా కాంపౌండ్ వాల్ వేశారని చర్యలు తీసుకోవాలని వెల్దుర్తి వెంకటాపురంకు చెందిన పుల్లయ్య ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో లీగల్ అడ్వయిజర్ మల్లిఖార్జునరావు, సిఐ శివశంకర్‌లు పాల్గొన్నారు.



## విచారణ జరిపి చట్ట పరిధిలో పరిష్కారించాలి

**- జిల్లా ఎస్పీ ఆదిరాజ్‌సింగ్ రాణా**



**నంద్యాల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఫిర్యాదులను నిర్ణీత సమయం లోపల విచారణ జరిపి చట్ట పరిధిలో వెంటనే పరిష్కారించాలని జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నంద్యాల బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక ద్వారా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సంధర్భంగా జిల్ల నలుమూలల నుండి 135 ఫిర్యాదుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగాఇ తెలుసుకొని సంభంధిత అధధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి చట్ట పరిధిలో సమస్యలను సత ్వరమే పరిష్కారించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించరాదన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.లు మోహాన్‌రెడ్డి, ఏరిషావలి, ఆదినారాయణరెడ్డి, నిరంజన్‌రెడ్డి, ప్రియతమ్‌రెడ్డి, యువరాజు, సురేష్, సిసి నాగరాజు పాల్గొన్నారు.

## వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతృప్తి...

**- ఇచ్చిన ప్రతిహామీని ఒక్కొక్కటిగా తప్పక నెరవేరుస్తాం**

**- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే**



**గడివేముల, సెప్టెంబర్23, ప్రభాతవార్త;** వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, ఇచ్చిన ప్రతిహామీని ఒక్కొక్కటిగా తప్పక నెరవేరుస్తామని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం ఏర్పాటై వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని బిలకల గూడూరు గ్రామంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావేదిక గ్రామసభలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింఇకి వెళ్లి ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణి చేశారు. వంద రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలపై వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన రాష్ట్రం ఆర్థికంగా సంక్షోభంలో ఉన్నప్పటికీ రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపిస్తున్న ఘనత రాష్ట్ర సీఎం చంద్రబాబునాయుడుదేనన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వంద రోజుల్లో అవ్వాతాతలకు నెలకు రూ.4 వేలు పింఛన్, దివ్యాంగులకు నెలకు రూ.6 వేలు అందిస్తున్నారన్నారు. మంచానికే పరిమితమైన రోగులకు నెలకు రూ.10 వేలు అందజేస్తున్నామన్నారు. అనేక మంది పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్‌ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెగా డీయస్సీ ద్వారా 16,340 పోస్టులను భర్తీ చేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలు తప్పకుండా నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, వంగాల శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ విద్యాసాగర్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, బిలకలగూడూరు మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, ఎస్‌ఏ రఫీక్, జయప్రకాష్‌రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్‌నజీర్ అహ్మద్ (వలీ), పంట రామచంద్రారెడ్డి, పంట దిలీప్‌కుమార్‌రెడ్డి, అనసూయమ్మ, కృష్ణమాచారి, తిరుపాడు గిరిబాబు, హర్షవర్ధన్, శ్రీనివాసులు యాదవ్, విజయభాస్కర్ యాదవ్, జనసేన మహ్మద్ రఫీ, బీజేపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, ఐ టీడీపీ బీవీఎన్ రాజు, ఆబునాయక్, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధితులకు అండగా 'నేను సైతం'... 'కోట్ల సూర్య'

**: ఆరుగంటల్లో రూ.11లక్షల విరాళాల సేకరణ**

**: స్వయంగా రూ.3లక్షలు ప్రకటించిన ఎంఎల్‌ఏ**

**: సాయం చేసేందుకు ముందుకువచ్చిన చిన్నారి**

**డోన్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త**

విజయవాడ వరద బాధితుల సహాయం కోసం డోన్ ఎంఎల్ఏ కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి తన ఉడతాభక్తిని చాటుకున్నారు. ఇదివరలోనే రూ.2లక్షలను బాదితులకు అందజేసిన కోట్ల సూర్య మరో లక్ష రూపాయలను ప్రకటించడంతోపాటు టిడిపి కార్యాలయాన్నే వేదికగా చేసుకుని బాదితుల సహాయార్థం విరాళాల సేకరణను సోమవారం ముమ్మరంగా చేపట్టారు. ముందుగానే పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సమాచారాన్ని అందించి కోట్ల సూర్య ఆద్వర్యంలో చేపట్టిన విరాళాల సేకరణలో టిడిపి నాయకులతోపాటు జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని తమవంతు విరాళాలను సూర్య సమక్షంలో అందజేసారు. కేవలం 6గంటల వ్యవదిలో ఎంఎల్‌ఏ పిలుపును అందుకుని దాదాపు రూ.11లక్షల విరాళాలను పోగుచేసారు. ఈ సందర్భంగా కోట్ల సూర్య మాట్లాడుతూ సాటి మానవులు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకునాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉంటుందని గుర్తుచేసారు. తమ మాటను మన్నించి ఇంతపెద్దఎత్తున విరాళాలను అందజేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భ ంగా కృతజ్ఞతలు తెలిపారు. గుమ్మకొండ గ్రామానికి చెందిన చిన్నారి బాలుడు బాదితులకోసం సేకరించిన విరాళాలను ఎంఎల్‌ఏకు అందజేసి మానవతను చాటుకున్నారు. ఇదిలావుండగా ఇదివరలో పల్లెపల్లెల్లో తిరిగి వరదబాదితులకు ఆహార, పానీయాలను జమచేసి బాదితులకు అందజేసిన విషయాన్ని టిడిపి నాయకులు, మాజీ జడ్పీటిసి సభ్యులు వలసల రామక్రిష్ణ ఈ సందర్భంగా తెలియజేసారు. కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, కోట్ల సుజాతమ్మల చొరవతో తామీ సేవాకార్యక్రమాన్ని నిర్వహించినట్లు రామక్రిష్ణ ఈ సంరర్భంగా తెలిపారు.

**రూ.5లక్షలు ప్రకటించిన టిఇ కేశన్నగౌడ్:**



ఎంఎల్ఏ కోట్ల సూర్య పిలుపుతో 11లక్షల రూపాయలు వసూలయ్యాయి. నేతలు ప్రకటించిన మొత్తాన్ని కోట్ల సూర్యకు అందజేసారు. ఇందులో ప్రధానంగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ టిఇ కేశన్నగౌడ్ ఏకంగా రూ.5లక్షలను వరదబాదితులకు అందిస్తున్నట్లు ప్రకటించారు. కేశన్నతోపాటు టిడిపి నాయకులు కమలాపురం అర్జున్‌రెడ్డి రూ.50వేలు, ఓబులాపురం శేషిరెడ్డి రూ.25వేలు, ప్రముఖ కాంట్రాక్టర్ గార్లదిన్నె సీమ సుధాకర్‌రెడ్డి రూ.25వేలు, చాటకొండ ఓంప్రకాష్ రూ.10వేలు, వెంకటాపురం రామిరెడ్డి రూ.10వేలు, టిఇ పెద్దకేశవయ్యగౌడ్ రూ.10వేలు, టిఇ శేషఫణిగౌడ్ రూ.10వేలు, బిజెపి నాయకులు మహారాజ్ రూ.10వేలు, జనసేన నాయకులు ఆవులదొడ్డి మోహన్‌రెడ్డి, బ్రహ్మంలు కలిపి రూ.25వేలు తదితర నేతలు విరాళాలను ఎంఎల్ఏ కోట్ల సూర్యకు విజయవాడ వరద బాదితుల సహాయార్థం అందజేసారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లయ్య, వెంకటనాయునిపల్లి శ్రీనివాసులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధన దిశగా జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొంధించాలి

**- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా**



**నంద్యాల, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

స్వర్ణాంధ్ర 2047దార్శనిక పత్ర రూపకల్పనలో భాగంగా జిల్లాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికలను రూపొంధించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా జిల్లా, మండల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాటాల్డఉతు జిల్లాలోని కీలక రంగాలపై దృష్టి సారించి జిల్లా అభివృద్ధి ప్రణాళికలను తయారు చేయాలన్నారు. ప్రతి గ్రామపంచాయితీలో గ్రామ సభలు నిర్వహించి స్వర్ణాంధ్ర 2047 విజన్ అభివృద్ధి రూపకల్పనపై చర్చించడంతో పాటు కరపత్రాలు, పోస్టర్ల ద్వారా ఇంటింటికి సమాచారం అంధించి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు, రైతులు, యువత నుండి ఫీడ్ బ్యాక్ సేకరించి జిల్లా అభివృద్ధి ప్రణాళికలో భాగస్వాములను చేయాలన్నారు. స్వర్ణాంధ్ర 2047 ప్రణాళిక రూపకల్పనకు తమ స్మార్ట్ ఫోన్ ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ప్రజల అభిప్రాయాలను స్వీకరించి వివరాలను పొంధు పరిచే విధంగా చర్యలు తీసుకొని అభివృద్ధి ప్రణాళికలను రూపొంధించాలని సంభంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సహాయ గణాంక అధికారులు ఎం.పి.డి.వోలకు సహాకారం అంధించిమంచి ప్రణాళికతో డాక్యుమెంట్ రావాలని సూచించారు. రానున్న ఐదు సంవత్సరాలలో జిల్లా అభివృద్ధి చేసేందుకు మండల విజన్ ప్రణాళికలను ఈ నెల 30వ తేదీలోగా రూపొంధించాలన్నారు. జిల్లా విజన్ ప్రణాళికలను అక్టోబర్ 15వ తేదీలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వంద రోజులలో సాధించిన విజయాలపై ఇది మంచి ప్రభుత్వం లోగోను ప్రతి ఇంటికి సచివాలయ సిబ్బంది ద్వారా చేరవేయాలన్నారు. నిర్దేశించిన రోజువారి లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి చోట ప్రజలు చిన్నచిన్న సమస్యలపై అనేక ఫిర్యాదులు బహిరంగంగా చేస్తున్నారన్నారు. క్షత్రస్థాయి సిబ్బంది ఏమాత్రం భాధ్యత లేకుంగడా విధులు నిర్వర్థించడంపై కలెక్టర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్‌ఓ ఏ.పద్మజ, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు పాల్గొన్నారు.

## గూడూరు పోలీస్ స్టేషన్‌ను ముట్టడించిన ప్రజలు

**- 24 గంటలైనా.. పోస్టు మార్టంకు సహకరించిన బంధువులు**

**- హంతకులను పట్టుకునేదాకా .. ఇక్కడి నుంచి వేళ్లేది లేదు**



**గూడూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలో బోయ రవిని గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేయడంపై ప్రతిఘటించిన రవి బంధువులతో పాటు వారికి మద్దత్తుగా ప్రజలంతా సోమవారం మధ్యాహ్నం నుంచి భారీ ఎత్తున తరలొచ్చి పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. తమ కుమారుడు బోయ రవిని హత్య చేసిన వారిని వెంటనే పట్టుకొని శిక్షించేంత వరకు ఇక్కడి నుంచి వెళ్లేది లేదని మృతుని తండ్రీ చిన్న మద్దిలేటి, తల్లీ మద్దమ్మ, బంధువులు సరాబు మద్దిలేటి, కర్ణలతో పాటు కాలనీ వాసులు స్టేషన్ ఎదుటే గంటల తరపడి భీష్మించుకున్నారు. ఈ విషయంపై స్థానిక పోలీసులు వారి నిరసనను విరమించేందుకు చేసిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. అంతేగాక బోయ రవి హత్య చేసి 24 గంటలైనా ఇంత వరకు శవానికి పోస్టు మార్టంకు సహకరించక పోవడంపై ఇక్కడి పోలీసులకు రవి హత్య కేసు సవాలుగా మారింది. అయితే హతుని హతమార్చిన నిందుతుల కోసం స్థానిక పోలీసులు పోలీసు జాగిలాలు, ప్రత్యేక పోలీసు బలగాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నా ఇంత వరకు నిందితుల ఆచూకి లభించక పోవడంతో ప్రజల నుంచి పోలీసు చర్యలపై ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. .

## శ్రీశైల మల్లన్నకు సోమవారం సేవలు

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టేంబర్23, ప్రభాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు సోమవారసేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో సా ్వమిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు సహస్రదీపార్చన జరిపారు. ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు, హరతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు. అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరధోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన, వెండిరధసేవలు నిర్వహించడం ఆనవాయితి. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆధికారులు, అర్చకస్వాములు, వేద, ఆగమ పండింతులు పాల్గోనా ్నరు.



## బాధితురాలికి ప్రభుత్వం అండగా ఉంటుంది

**- చికిత్సపొందుతున్న దళిత మహిళను పరామర్శించిన జిల్లా కలెక్టరు : జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా**

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

బాధితురాలికి ప్రభుత్వం అండగా ఉంటుందని భయపడవద్దని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న దళిత మహిళ గోవిందమ్మకు జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ బిందుమాదవ్ భరోసా ఇచ్చారు. సోమవారం స్థానిక ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపర్ స్పెషాలిటి బ్లాక్‌లోని కార్డియోతోరాసిక్ అండ్ వాస్కులర్ సర్జరీ (సిటివిఎస్)వార్డులో పెద్ద కడుబూరు మండలం కల్లుకుంట గ్రామానికి చెందిన గోవిందమ్మచికిత్స పొందుతున్న నేపథ్యంలో కలెక్టరు ఎస్పీ పరామర్శించారు. ఈనెల 12న ఘటన జరుగుతున్న సమయంలో పోలీస్‌లకు సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి వచ్చారా, ట్రీట్‌మెంట్ ఏవిధంగా జరుగుతుందో? వైద్యులు సరిగా చుసుకుంటున్నారా, ఆరోగ్యపరిస్థితి ఇప్పుడు ఎలా ఉందని బాధిత మహిళా గోవిందమ్మను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. ఏవరికి భయపడాల్సిన అవసరం లేదని కలెక్టరు భరోసా ఇచ్చారు. గోవిందమ్మ చిన్నకొడుకు రాజుతో మాట్లాడుతూ అమ్మకు ధైర్యం చెప్పాలని ఏ సమస్య వచ్చిన వెంటనే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. నీవు ఏమి చదువుతున్నావని కలెక్టరు బాబు ఆరాతీశారు. పరిస్థితి బాగలేక ఉన్నత చదువులు చదువుకోలేకపోయానని చదువుకోవాలని ఉత్సాహం ఉందని కలెక్టరుకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి అందించిన రూ.50 వేలు మానిటరీ రిలీఫ్ ఫండ్ అందించామని ఆ మొత్తం అకౌంట్‌లో జమ అయిందా అని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌శాఖ బాధిత మహిళా కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తెదేపా ప్రభుత్వంలోనే అభివృద్ధి

**- పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు**



**వెల్దుర్తి, సెప్టెంబర్23, ప్రభాతవార్త**

తెదేపా ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం మండలంలోని బోగోలు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు, కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్కారెడ్డి, రాష్ట్రనాయకులు నాగేశ్వరరావుయాదవ్, డోన్ నాయకులు కోట్రికె ఫణిరాజ్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజులలో ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. అధికారంలోకి రాగానే ఫించన్‌లను పెంచి పంపిణీ చేయడం శుభపరిణామమన్నారు. బోగోలు గ్రామ ప్రజలు తెదేపాకు మంచి మెజార్టీ ఇచ్చారని మీ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్పిసార్ దయచేసి మా డబ్బును మాకు ఇప్పించండి

:-సుమారు రూ.3 కోట్లు కుచ్చుటోపి :-ఎస్పికి విన్నవించిన బాధితులు



**మంత్రాలయం,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త:** జిల్లాఎస్పి సార్‌మాపై కనికరించి నిలువునా మోసపోయిన మమ్మును మీరే కాపాడి మా డబ్బులు మాకు వచ్చేవిధంగా చూడాలని మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన కురువ నాగిరెడ్డి,మేకల లింగప్ప,ఈడిగ బీమేష్ తదితర బాధితులు సోమవారం జిల్లా ఎస్పి బిందుమాధవ్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దబూంపల్లి శివప్ప,రచ్చుమర్రి జెట్టి వీరేష్,చిన్నభూంపల్లి అంజి,వగరూరు ప్రభాకర్,తురకలదోణ సునిల్‌కుమార్, ముంబాయి సాగర్‌మోహన్ ఖాదేలు మమ్మును మోసగించారని కావున వీరిని కఠినంగా శిక్షించి వీరివద్దనుండి మా డబ్బులు మాకు ఇప్పించాలని కోరారు.గ్రామానికి చెందిన జెట్టి వీరేష్ అనేవ్యక్తి గ్రామంలో మినీబ్యాంకు నడుతుపున్నాడన్నారు.మేము అవసరాల నిమిత్తం డబ్బులు డ్రాచేసుకోవడానికి వెళ్ళినప్పుడు మమ్మును నమ్మించి మీకు మంచి అవకాశం ఉందని అమేజ్‌లైఫ్ పీపాకెట్ ఆన్‌లైన్ ఐటి సర్వీసెస్ బిజినెస్ ఉందని అందులో మీకు రూ.లక్ష వేస్తే అతితక్కువ కాలంలోనే మీకు రెండు లక్షలు వస్తాయని నమ్మబలికాడన్నారు.ఇలా గ్రామంలోని అనేకమందితో డబ్బులు కట్టించి ఆరుమంది కలిసి సుమారు రూ.3 కోట్ల వరకు కుచ్చుటోపీ పెట్టారన్నారు.అయితే ప్రస్తుతం మార్కెట్‌లో ఈ కంపెనీ లేదని మా డబ్బులు ఇవ్వాలని అడిగితే ఇంకాకొద్ది రోజులు ఆగండి అంటూ కాలాయాపన చేస్తున్నారన్నారు.కావున పైనపేర్కొన్న ఆరుమందిపై చర్యలు తీసుకొని మాడబ్బులు ఇప్పించి మమ్మును ఆదుకోవాలని వారు కోరారు.

## నేటి నుంచి పొలం పిలుస్తుంది కార్యక్రమం

**కొత్తపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో నేటి నుంచి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి కె మహేష్ సోమవారం తెలిపారు. ప్రతివారంలో మంగ్ల, బుధవారం రెండు రోజులు రెండు గ్రామాల చొప్పున రైతు సేవా కేంద్రం సిబ్బంది నిర్వహించాలని సూచించారు. గ్రామాలను పొలాలను సందర్శించి రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని వివరించారు. ఈకార్యక్రమాలకు వ్యవసాయ అనుబంధ శాఖలైన ఉద్యానశాఖ, పట్టుపరిశ్రమ, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖల అధికారులు కూడ పాల్గొని రైతులకు సూచనలు, సలహాలు ఇస్తారని వెల్లడించారు. ఈకార్యక్రమాలను రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## వెంగల్‌రెడ్డిపేటలో ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం

**బండిఆత్మకూరు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా సోమవారం మండలంలోని వెంగల్‌రెడ్డి పేట గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో కూటమి నేతలు, అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తు ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమ కరపత్రాలను పంపిణి చేశారు. 100 రోజుల్లోనే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది అని టిడిపి నాయకులు వెంగల్‌రెడ్డి పేట శ్రీనివాసులు అన్నారు. అనంతరం గ్రామంలో స్వచ్చత పరిశుభ్రత పాటించేలా స్వచ్చత హి సేవా కార్యక్రమం పాటించారు. ఈకార్యక్రమంలో రామకృష్ణ, ఉశేనయ్య, డి శ్రీనివాసులు, ఖాజా, బాష, మహిళలు, టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన పాణ్యం ఎమ్మెల్యే

**గడివేముల, సెప్టెంబర్23, ప్రభాతవార్త;** గడివేముల మండలం కొరటమద్ది గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త సుంకన్న(32) శనివారం రోజున గుండెపోటుతో మరణించాడు. విషయం తెలుసుకున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కార్యకర్త సుంకన్న మృతి బాధాకరమని వాపోయారు. ఎల్లవేళలా తాము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.

## విద్యుత్ సదుపాయం కల్పిస్తాం

- ఎమ్మెల్యే జయసూర్య



**కొత్తపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలంలో నేటికి అంధకారంలో ఉన్న సిద్దేశ్వరం, జానాలగూడెం, బలపాల తిప్ప గ్రామాలకు విద్యుత్ సదుపాయం కల్పిస్తామని నందికోట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే జయసూర్య అన్నారు.ఆయన సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి మండలంలోని దుద్యాల గ్రామంలో నిర్వహించిన ప్రజావేదికకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కొత్తమాడుగుల వద్ద మధ్యలో అగిపోయిన శుద్దజల కేంద్ర నిర్మాణ పనులు పూర్తిచేసి పది గ్రామాలకు శుద్ధజలం అందించేందుకుచర్యలు చేపడుతన్నామన్నారు. మెగా డీఎస్సీ ప్రకటన, వృద్దులకు, వికలాంగులకు పెన్షన్లు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. వైసీపీ పాలనతో సంక్షోభంలో ఉన్నరాష్ట్రాన్ని 100 రోజుల పాలనతో సంక్షేమం వైపు ముందుకు సాగుతుందన్నారు. దశలవారిగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామన్నారు. ఇంటింటికి మంచి ప్రభుత్వం స్టిక్కర్‌లను అతికిస్తు ప్రభుత్వ పాలన గురించి వివరించారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ నారపురెడ్డి, జడ్పీటిసి సభ్యులు సోముల సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ కుసుమలత, గ్రామ సర్పంచ్ శోభ లత, టిడిపి నాయకులు మాండ్ర సురేంద్రనాద రెడ్డి, మాజీ మండల కన్వీనర్లు చంద్రశేఖర్‌రెడ్డి, జడ్ వెంకటరెడ్డి, మల్లారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పొలం పిలుస్తోంది కార్యక్రమం

**నంద్యాల టెక్కె, 23 సెప్టెంబరు, ప్రభాతవార్త:** నంద్యాల మండల పరిధిలోని గ్రామాల్లో 24వ తేది మంగళవారం నుండి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ఇ.ప్రసాదరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నంద్యాల మండలంలోని మునగాలతో పాటు రాయమాల్పురం గ్రామాల్లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖతోపాటు అనుబంధ శాఖలైన ఉద్యానవన శాఖ, పశు సంవర్ధకశాఖ, పట్టు పరిశ్రమ, మత్స్యశాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. 25వ తేదిన పులిమద్ది, భీమవరం గ్రామాల్లోతో పాటు ఇతర గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తామని ఏఓ తెలిపారు.

## సంగమేశ్వరం వద్ద తగ్గుముఖుం పట్టిన కృష్ణా జలాలు



**కొత్తపల్లి, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** మండలంలోని సప్తనది సంగమేశ్వరం వద్ద శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాలు అయిన కృష్ణా జలాలు తగ్గుముఖం పట్టాయి. మల్యాల ఎత్తిపోతల, పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి నీటి విడుదల కొనసాగుతుంది దీంతో సోమవారం శ్రీశైలం జలాశయం నీటి మట్టం 885 అడుగుల నుంచి 875 అడుగులకు చేరుకుంది. దీంతో సంగమేశ్వరం వద్ద ఎగువ పుష్కరఘాట్‌పై మెట్టు నుంచి 10 అడుగుల మేర నీటి మట్టం తగ్గింది.

## ఉర్దూ విద్యార్థులకు ఉర్దూ మాధ్యమంలోనే సిబిఎస్సీ పరీక్ష పత్రాలు ఇవ్వాలి

**వెలుగోడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** ఉర్దూ మీడియంలో విద్యను అభ్యసించువారికి ఉర్దూలోనే ప్రశ్నపత్రాలు ఇవ్వాలని ఎస్‌డిపిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం అబ్దుల్లా బేగ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021 నుంచి సిబిఎస్సీ పరీక్షల్లో ఉర్దూ మాధ్యమ విద్యార్థులకు ఉర్దూమాధ్యమంలో ప్రశ్నపత్రాలు ఇవ్వరాదని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం పద్ధతికాదన్నారు. భారతదేశంలో ముస్లింలపై జరుగుతున్న వివక్షలో ఇది ఒకటని 1వ తరగతి నుంచి ఉర్దూమీడియంలో చదివిన విద్యార్థులకు పదవతరగతి వచ్చేసరిగా తన పరీక్షలను ఆంగ్లంలో కానీ, హిందీలో గానీ రాయమనడం ఎంతవరకు న్యాయమన్నారు. ఈవిషయాల గురించి మన రాజకీయ నాయకులు ముస్లింలకు ప్రాతినిత్యం వహించేవారు (ఏరాజకీయ పార్టీ అయినా) వారి గళం వినిపించాలన్నారు. సెక్యూలర్ అంటే అన్ని మతాలను వివక్ష లేకుండా సరిసమానంగా చూడడమన్నారు. లేకపోతే మతరహిత రాజ్యాంగా ఉండడం. గతంలో ఒక బిజెపి రాజకీయ నాయకుడు మాట్లాడుతూ ముస్లింలు మాత్రమే ఉర్దూ చదువుతారని పరీక్ష దిద్దేవాళ్లు కూడ వాళ్లే ఉంటారని కాబట్టి తమవాళ్ళకు వాళ్ళఇష్టానుసారంగా మార్కులు వేసుకుంటారని అభియోగం చేశారన్నారు. బహుశ అందువల్ల ఉర్దూలో పరీక్ష పేపర్లు ఇవ్వమని కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉందన్నారు.

## మెగా వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి...

- వాసవీ కళ్యాణ మండపంలో 25న మెగా ఉచిత వైద్యశిబిరం

**ఆదోనిలీగల్, సెప్టెంబర్23, ప్రభాతవార్త;**

ఈనెల 5వ తేదీన ఆదోని పట్టణంలో మొట్టమొదటిసారిగా కనీవినీ ఎరుగని రీతిలో 15 మంది డాక్టర్లతో 35 మంది స్టాఫ్‌తో రెండు మెడికల్ కాలేజీలు, మూడు పెద్ద ఆస్పత్రుల అనుసంధానంతో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆదోని పట్టణ అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్త తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక కార్యాలయంలో అందుకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవోపా, వామ్ ఆధ్వర్యంలో శాంతిరామ్ ఆస్పత్రి, పూర్ణిమ మెడికల్ కాలేజ్, నిసర్గ ఆయుర్వేద ఆస్పత్రి, ఎన్టీ ఆర్ వైద్యసేవ సహకారంతో ప్రముఖ ఎన్‌ఆర్ఐ కాకుబాళ్ నగేష్ సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని పట్టణంలోని పూల బజార్ వాసవీ కళ్యాణ మండపంలో 25వ తేదీన నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో ఉచితంగా కంటి, దంత, ఆయుర్వేద శిబిరాలు ఉంటాయన్నారు. అర్హులైన వారికి రూ.2 వేల వరకు విలువైన ఉచిత దంత వైద్య పరీక్షలు, ఎక్స్‌రే, మందులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ డైమండ్ రఘు, కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు వెంకటేష్‌బాబు, అంజి, విజయ్, రత్నయ్య, అవోపా మరియు వామ్ మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతా, సంగీత, ఎదేవి, గీత, హిమబిందు, అనూష తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఏఈ రామాచారి బదిలీ

**జూపాడుబంగ్లా, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఏఈగా పనిచేస్తున్న రామాచారిని జిల్లా అధికారులు బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రామాచారిని కర్నూల్‌లోని టిఆర్‌ఈకి ఏఈగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ఆదోనిలో కన్‌స్ట్రక్షన్ ఏఈగా పనిచేస్తున్న కృష్ణమూర్తి రావును జూపాడుబంగ్లా విద్యుత్‌శాఖ ఏఈగా నియమించారు. ఈమేరకు ఆయన త్వరలోనే పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.

## సూపర్ సిక్స్‌పథకాలను దశల వారిగా అమలు చేస్తాం

-గోనెగండ్లలో రూ.47లక్షతో అభివృద్ధి పనులకు శ్రీకారం



**గోనెగండ్ల సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను దశలవారిగా సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేసి తీరుతారని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఎస్సీ కాలనీలో ఇది మంచి ప్రభుత్వం ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి బీవీ హాజరయ్యారు.దాదాపు రూ.47 లక్షలతో గ్రామంలోని పలు వీదులలో సీసీ రోడ్లు,డ్రైనేజి పనులకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి భూమిపూజ చేశారు.ఆయా కాలనీలోని ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోనెగండ్లలోని పలు వీదులలో సమస్యలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.వచ్చే దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని అన్నారు.కూటమి ప్రభుత్వ ఏర్పాటయ్యి కేవలం 100రోజుల మాత్రమే అయిందని ఇది గుర్తు పెట్టుకొని వైసీపీ నాయకులు మాట్లాడాలని ఆయన సూచించారు.వైసీపీ నాయకులు ఆ ప్రభుత్వం లో ఎమ్మిగనూరుకు చేసిన ఒక్క మంచి పని చెప్పాలని ఆయన ప్రశ్నించారు.గతంలో టీడీపీ పాలనలో ఆర్‌డీఎస్ పనులకు గాను రూ2వేల కోట్లు మంజూరు చేయిస్తే వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండర్ పేరుతో పనులకు నిలిపివేసిందన్నారు.ఆ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని బీవీ అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్,మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, తిరుపతయ్య నాయుడు, నూరఅహ్మద్,భారతం రహంతుల్లా,టి.రమేష్‌నాయుడు,గ్రామ సర్పంచ్ హైమావతి,అడ్వకేట్స్ చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు,మిన్నల్ల,ఉట్ల రంగస్వామి,గిర్ని రంగన్న,కులుమాల రాయుడు,చంద్‌బాషా, చిన్ననేలటూరు నాగన్న,శ్రీను,ఐరన్‌బండ ముల్ల బాషా,రాంపురం రఫిక్,ఫకృద్దిన్,టీడీపీ నాయకులు,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈరన్నస్వామివారి రాజగోపురం నిర్మాణానికి విరాళం అందజేత



**కౌతాళం, సెప్టెంబర్23, ప్రభాతవార్త;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామివారి రాజగోపురం నిర్మాణానికి సోమవారం బెంగళూరుకు చెందిన శ్రీమతి విజయలక్ష్మి కేవీఎస్ గుప్తా వారు లేట్ కె.సరోజమ్మ అండ్ లేట్ కృష్ణం భీమసేనశెట్టి వారి జ్ఞాపకార్థంగా రూ.1,11,111 విరాళంగా అందించారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం, స్వామివారి శేష వస్త్రము, లడ్డూ, ప్రసాదాలు, బాండు పేపర్ అందించి పూలమాలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఉరుకుంద ఈరన్నస్వామివారిని తమ ఇంటి ఇలవేల్పుగా కొలుస్తున్నామన్నారు. స్వామివారి రాజగోపురం నిర్మాణానికి రూ.లక్ష విరాళంగా అందించాలని మొక్కుకోవడం జరిగిందని, ఇందులో భాగంగానే అందించినట్లు చెప్పారు. ముమ్ముందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ జె.కె.మల్లికార్జున, సీనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్, ఉప ప్రధాన అర్చకులు మహాదేవస్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వరస్వామి వారి లడ్డులో కల్తీ నెయ్యి వాడిన వారిపై చర్యలు తీసుకోవాలి

- స్పందనలో ఫిర్యాదు చేసిన హిందూ సంఘం, విశ్వహిందూ పరిషత్ నాయకులు



**కౌతాళం, సెప్టెంబర్23, ప్రభాతవార్త;** కలియుగ హిందువుల ఆరాధ్య దైవం టీటీడీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో జరిగిన లడ్డులో కల్తీపై ఉన్న సందేహాలను నివృత్తి చేసి కల్తీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు, హిందూ సంఘాల కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ మల్లికార్జునరే స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తిరుమల వెంకటేశ్వరస్వామి వారిని పూజించే భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా లడ్డూలో కల్తీ నెయ్యి కలపడం దుర్మార్గమన్నారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలించాలన్నారు. హిందువుల జోలికి, హిందూ దేవాలయాల జోలికి వస్తే సహించబోమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవేంద్రశెట్టి, అక్కమ్మతోట రామకృష్ణ, విజయ్‌కుమార్, డా.రాజానంద్, కృష్ణకాంత్, రామచంద్ర, గురు మంజునాథ్, గురురాజా, మహేష్, హిందూ బంధువులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభించిన

-ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి



**గోనెగండ్ల సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలో చింతాలముని,నల్లారెడ్డి స్వాముల వారి దశిమి మహోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభించారు.ఈ పోటీలకు పలు ప్రాంతాల నుంచి 12టీమ్‌లు హజరయ్యాయి.స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఈ పోటీలు ప్రారంభిమయ్యాయి.ఎద్దుల పోటీలను తిలకించేందుకు పలు ప్రాంతాల నుంచి జనం అధిక సంఖ్యలో హజరయ్యారు.అనంతరం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈలాంటి పోటీలు జరపడం వల్ల కొన్ని ప్రాంతాల సంస్కృతులు ఇతర ప్రాంతాలకు తెలియడంతో పాటు ఆచారవ్యవహారాలు కూడా ఇతరులు తెలుసుకుంటారని ఆయన అన్నారు.జాతర్లలో ఈలాంటి పోటీలు ఆరోగ్యకరంగా ఉంటాయని ప్రజలకు ఉత్సాహాన్ని ఇస్తాయన్నారు.ఈకార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ నజీర్‌సాహెబ్,ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు,నూరఅహ్మద్,గ్రామ సర్పంచ్ హైమావతి,బేతాళ బడేసాహెబ్, రామాంజినే యులు, భారతం రహంతుల్లా,ఫకృద్దిన్, రామేష్‌నాయుడు, అడ్వకేట్స్ చంద్రశేఖర్,వెంకటేశ్వర్లు,రాంపురం రఫిక్,వలి,మిన్నల్లా తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దశిమి మహోత్సవం

-కన్నుల పండుగగా సాగిన ఆశ్వసేన

**గోనెగండ్ల సెప్టెంబరు 23 ప్రభాతవార్త :** కొలిచే వారికి కొంగుబంగారంగా,భక్తుల కోర్కెలు తీర్చే చింతాలముని నల్లారెడ్డి దశిమి వేడుకలు అంగరంగ వైభవంగా సోమవారం ప్రారంభమయ్యాయి.ఆదోని డివిజన్‌లో అత్యంత వైభవంగా జరిగే ఉత్సవాల్లో గోనెగండ్ల దశిమి ఉత్సవానికి ప్రత్యేకత ఉంది. వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.దశిమి మహోత్సవం ఐదు రోజుల పాటు వైభవంగా జరునుంది. సోమవారం తెల్లవారుజామున పల్లకి సేవతో స్వామి వారి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. దశిమి ఉత్సవంను భక్తులు ఘనంగా నిర్వహించారు. అలాగే 24వతేదిన సాంస్కృతిక కార్యక్రమాలు,25 వతేదిన పారువేట ఉత్సవం, ఆరాధన ఉత్సవంతో స్వామివారి దశిమి ఉత్సవాలు ముగుస్తాయి.

**పాడి పంటలకు తెలిపే ఆశ్వం నడక:** స్వామి వారి ఆశ్వసేన ఎంతో ప్రాముఖ్యతను చోటుచేసుకుంది. ఆశ్వంను సాక్షత్తు స్వామి వారి రూపంగా భక్తులు కొలుస్తారు. దేవాలయ పీఠధిపతులు స్వామి వారి ఆశ్వాన్ని ప్రత్యేకంగా అలంకరించి దేవాలయంలో పూజలు చేశారు.అనంతరం రాత్రి 2గంటలకు ఓబులేసు స్వామి దేవాలయం నుంచి ఆశ్వాన్ని మేళతాళలతో ఊరేగిస్తు చింతాలముని నల్లారెడ్డి స్వామి దేవాలయం కు చేరుకుంది.ఆ దారిలో భక్తులు ఆశ్వానికి పళ్లు,పూలు సమర్పిస్తారు. ఆశ్వం కదిలే కదలికలను బట్టి ఆ ఎదాది పాడి పంటలు ఉంటాయాని భక్తులు నమ్మకం

**ప్రముఖుల ప్రత్యేక పూజలు:-** చింతాలముని నల్లారెడ్డి స్వామివారి దశిమి మహోత్సవానికి సోమవారం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే,రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి తో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

## 44 కార్మిక చట్టాలను సమగ్రంగా అమలు చేయాలి

**ఆత్మకూరు,సెప్టెంబర్23,ప్రభాతవార్త:**

బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విదానాలను నిరసించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్, సిఐటియు పట్టణ కార్యదర్శి రామ్ నాయక్, ఉపాధ్యక్షులు రణదీర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నరసింహనాయక్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి వీరన్నలు అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఎదుట కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను నిరశిస్తు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగులు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, రైతులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని తెలిపారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో సిఐటియు నాయకులు సురేంద్ర, శివ, ముర్తుజా, రఫీక్, మల్లయ్య, రైతు సంఘం నాయకులు కిరణ్, కార్మికులు విజయ్, శ్రీను, రవి, వలి, తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి




**పత్తికొండ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త :** నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి క్రిష్ణయ్య,తాలుక కార్యదర్శి రంగన్న,ఏపి రైతుసంఘం గౌరవ అధ్యక్షులు కారన్నలు అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు కార్మిక,రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏఐటియుసి, ఏపి రైతుసంఘం ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏఐటియుసి తాలుక అధ్యక్షులు నెట్టికంటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశాన్ని పరిపాలిస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు కార్మిక చట్టాలు కార్మిక రంగానికి పూర్తిగా నష్టం చేస్తున్నాయన్నారు. గతంలో ఉన్న కార్మిక చట్టాలను కొనసాగించాలని,రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధరను చట్టబద్దత చేయాలన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా రైతులు,కార్మికులు పెద్దఎత్తున ఆందోళన పాల్గొని సంఘీబావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి తాలుక గౌరవ అధ్యక్ష,కార్యదర్శులు మాదన్న,రైతుసంఘం నాయకులు నాగిరెడ్డి,హమాలీ సంఘం సభ్యులు రంగ స్వామి, రామాంజనేయులు,ఉసేని,కొండయ్య,సుంకన్న,నాగన్న,రాజు,వ్యకాస నాయకులు నరసింహుడు, దూదేకొండలో ఆటో యూనియన్ సభ్యులు,కరెంటు రాజశేఖర్,యల్లప్ప,పీరా,ఆటో యూనియన్ సభ్యులు హరి,పెద్దహుల్తి ఆటో యూనియన్ సభ్యులు రవి,చిన్న వ్యాపారస్తుల సంఘం సభ్యులు శ్రీను, సిపిఐ పార్వతి కొండ శాఖ కార్యదర్శి నాగేంద్ర,సభ్యులు ఉపేంద్ర,శంకర్, నరసింహుడు పాల్గొన్నారు.

## చెన్నయ్య మృతికి బీసీ ఇందిరారెడ్డి సంతాపం

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామానికి చెందిన విలేకరి సుధాకర్ తండ్రి చెన్నయ్య(90) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి యాగంటిపల్లెకు చేరుకుని చెన్నయ్య భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బీసీ ఇందిరారెడ్డి వెంట గ్రామ ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రహదారులపై వర్షపు నీరు వెంటనే తొలగించండి

**కర్నూలు మున్సిపల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** నగరంలోని రహదారులపై వర్షపునీరు నిల్వ లేకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని నగరపాలక కమిషనర్ ఎస్ రవీంద్రబాబు సంబంధిత అధికారులను అదేశించారు. సోమవారం నగరంలో కురిసిన వర్షంతో నీటి నిల్వలకు అస్కారం లేకుండా కమిషనర్ అధికారులను అప్రమత్తం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రభలకుండా రహదారులు, మురుగుకాల్వల్లో నీరు నిల్వల తొలగింపుకు సంబంధించిన పనులను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ఐదు రహదారుల కూడలి, గడియారం ఆసుపత్రి తదితర ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ స్థానికులతో మాట్లాడారు. అధికారులకు తగు సూచనలు చేశారు. రహదారులపై నీటిని వెంటనే తొలగించాలని మురుగుకాల్వలను శుభ్రం చేయాలని అదేశించారు. కార్యక్రమంలో డిఈఈ గిరిరాజు, ట్రైనీ ఏఈ స్వాతి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు వలి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మీరాపురంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** ఇటీవలే జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన ఎన్డీయే కూటమి పాలన వంద రోజులు పూర్తి చేసుకుంది. సోమవారం మండలంలోని మీరాపురం గ్రామంలో స్థానిక టీడీపీ నాయకులు బత్తుల భాస్కర్‌రెడ్డి, ఆర్.సి.నాగిరెడ్డి సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం అనే కరపత్రాలను అందజేశారు. అనంతరం వారు ప్రజలకు తమ ప్రభుత్వం వంద రోజుల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా బత్తుల భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్డీయే కూటమి అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన హామీ మేరకు వృద్దులకు, వితంతువులకు పెంచిన పింఛన్, బోనస్ కలిపి రూ.7వేలు అందజేశామని, అలాగే ప్రతి నెల 1వ తేదిన సచివాలయ సిబ్బంది అర్హుల ఇంటి వద్దనే అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్‌దారులకు 1వ తేదినే జీతాలు వేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే మెగా డీఎస్సీని నోటిఫికేషన్ ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ.5లకే భోజనం అందిస్తూ పేదల ఆకలి తీరుస్తున్నారని ఆయన తెలియజేశారు. అదే విధంగా దీపావళి నుంచి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో ప్రజలకు మంచి పరిపాలన అందివ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. వంద రోజుల పాలన పట్ల రాష్ట్ర ప్రజలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పరిపూర్ణ ప్రజాస్వామ్యవాది సీతారాం ఏచూరి

**పత్తికొండ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త**

పరిపూర్ణ ప్రజాస్వామ్యవాది సీతారాం ఏచూరి అని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్,టిడిపి నాయకులు తిరుపాల్,అశోక్,సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి భీమలింగప్ప,కార్యవర్గ సభ్యులు నబీరసూల్, మాజీ విద్యార్థి సంఘం నాయకురాలు అరుణ,లోక్‌సత్తా జిల్లా అధ్యక్షులు ఆనంద్ ఆచారిలు అన్నారు. సోమవారం సిపిఎం ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభ స్థానిక సాయిబాబా దేవాలయ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమం మండల కార్యదర్శి రంగారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకుడు సీతారాం ఏచూరి అని రాజకీయాలు ఏవైనా సమస్యల ప్రతిపాదికన చట్టసభల్లో అలాగే పార్లమెంట్ బయట అణగారిన వర్గాల కోసం భారత రాజ్యాంగ విలువల కోసం రాజ్యాంగం కల్పించిన హక్కుల కోసం రాజ్యాంగ పరిరక్షణకై కట్టుబడి పనిచేశారని పేర్కొన్నారు. సమసమాజ నిర్మాణం కోసం ఆయన కన్న కలలు నిజం చేసేవిధంగా నేటి కార్యకర్తలు పనిచేయాల్సి ఉంటుందని ఆ భాధ్యత నేటితరం భుజాన వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్,ప్రజాసంఘాల నాయకులు వెంకటేశ్వర్లు,రాజాసాబ్, దస్తగిరి,వెకటేష్‌రెడ్డి, పెద్దహుల్తి సురేంద్ర,గోపాల్,సిద్దయ్య,కారన్న,రామాంజి, కాంతమ్మ,మధు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

ఫోటోరైటప్:23బిపిఎల్03: ప్రభుత్వ పథకాల కరపత్రాలను అందిస్తున్న టీడీపీ నాయకులు

కొలిమిగుండ్ల, సెప్టెంబర్23, ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండల పరిధిలోని మీర్జాపురం, కొలిమిగుండ్ల, ఇటిక్యాల, బందార్లపల్లె గ్రామాల్లో టీడీపీ ప్రభుత్వ పాలన వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు మరియు సచివాలయ సిబ్బంది స్థానిక గ్రామాల టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి వంద రోజుల్లో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని మరియు సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి ప్రభుత్వ పథకాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మీర్జాపురం టీడీపీ నాయకుడు చిన్నపురెడ్డి, టి.గోపాల్‌రెడ్డి, ఇటిక్యాల టీడీపీ గ్రామ నాయకులు తోట శివారెడ్డి, తోట పరమేశ్వరరెడ్డి, బందార్లపల్లె టీడీపీ నాయకుడు కళ్యాణ్‌రెడ్డి, కొలిమిగుండ్ల టీడీపీ నాయకులు డిష్ గోపాల్ మరియు మండల అధికారులు, గ్రామాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సంకేత భాష దినోత్సవం

**వెలుగోడు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** వెలుగోడు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సంకేత బాష దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఏవరికైనా విషయం చెప్పాలంటే భాషతో పాటు మాట్లాడాలి. అలాగే వినగలిగాలి. బధిరుల పరిస్థితి ఏంటి వారు మాట్లాడలేరు, వినలేరు అందువల్ల వారికి సమాచారం అందించేందుకు పుట్టినదే సంకేత భాష అని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా చాల సంకేత భాషలున్నాయి వాటి ప్రాధాన్యాన్ని గుర్తిస్తు వాటిపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 23ను అంతర్జాతీయ సంకేత భాష దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఉపాధ్యాయులు రవిశంకర్ అన్నారు. దివ్యాంగులు చెవిటి వారు అన్ని విషయాలు తెలుసుకోవాలని ఆది వారి హక్కు అంటూ ఐక్యరాజ్యసమితి సంకేత భాషలను ప్రోత్సహిస్తుందని ఉపాధ్యాయురాలు అన్నపూర్ణమ్మ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 7 కోట్ల మందికి పైగా బధిరులు ఉన్నారు. వారు 300కు పైగా సంకేత భాషలను వాడుతున్నారని ఉపాధ్యాయులు సయ్యద్ మోహినుద్దీన్ తెలిపారు. అనంతరం సంకేత భాష ఉపాధ్యాయులు ఎన్ అన్నపూర్ణమ్మ, వినితరెడ్డిలని పూలమాల శాలువలతో సన్మానించారు. ఈకార్య క్రమంలో ఉపాధ్యాయులు సౌభాగ్యమ్మ, రమాదేవి, హైమావతి, నాగవాణిలు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వర్లకు వైభవంగా పల్లకి మహోత్సవం

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వస్వామి ఆలయం నందు సోమవారం సందర్భంగా శ్రీ స్వామిఅమ్మవార్లకు వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించారు. ఈ మేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి నందిమండపం నందు వేంచేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో శ్రీ స్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు శ్రీస్వామి అమ్మవారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రశేఖర్‌రెడ్డి, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వరరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మ, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పోలీసుల కవాతు



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని ఇటిక్యాల, చింతలాయిపల్లె, అంకిరెడ్డిపల్లె గ్రామాల్లో సోమవారం సాయంత్రం సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో స్పెషల్ పార్టీ పోలీసులు మరియు పోలీస్‌స్టేషన్ సిబ్బంది కవాతు నిర్వహించారు. ఈ మూడు గ్రామాల్లో వీధి వీధినా తిరిగి ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా సీఐ రమేష్‌బాబు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేదిలేదని, గ్రామాల్లో సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# ప్రాణానికి విలువ ఇచ్చేస్నేహితులే అని దగ్గరకు తీస్తే... ప్రాణాలే తీశారు..!

: భార్యపై అనుమానం పెంచుకోని స్నేహితులతో గొడవ
: ఎర్రగూడురు గ్రామంలో జరిగిన హత్యకేసులో ఇద్దరు ముద్దాయిలు అరెస్టు
: మద్యం సేవించి స్నేహితుని ప్రాణాలే తీసిన స్నేహితులు
: మీడియా ముందు వాస్తవాలు వెల్లడించిన డిఎస్పీ రామాంజి నాయక్



**ఆత్మకూరు,సెప్టెంబర్23,ప్రభాతవార్త:** నమ్మిన స్నేహితులే చివరకు ప్రాణాలు తీసే వరకు వచ్చారు. సమాజంలో జరుగుతున్న హత్యలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు డిఎస్పీ రామాంజి నాయక్ పేర్కొన్నారు. సోమవారం డిఎస్పీ కార్యాలయంలో పాములపాడు మండల పరిధిలోని ఎర్రగూడురు గ్రామంలో ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న సిద్దయ్య అనే వ్యక్తి మృతికి కారకులైన ముద్దాయిలను అరెస్టు చేసిన్నట్లు మీడియా ముందు వెల్లడించారు. డిఎస్పీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఎర్రగూడురు గ్రామానికి చెందిన మేగాల సురేష్, సుంకేశుల అసోక్, సిద్దయ్య అనే స్నేహితులు కలసి మెలసి అనన్యంగా ఉంటూ ఒకొరికి ఒక్కరు ప్రాణంగా ఉండేవారని తెలిపారు. సురేష్ అనే స్నేహితుడుపై అనుమానపడి భార్య అయిన శివమ్మతో సురేష్ మాట్లాడడం చూసి బార్యతో గొడవ పడి ఈనెల 14వతేదిన కంబాలిపల్లె గ్రామ చివారులో పంట పొలాలో కేసి కేనాల్ బ్రిడ్జిపై ముగ్గురు స్నేహితులు సిద్దయ్య, సురేష్, అశోక్‌లు మందు త్రాగుతూ అక్రమ సంబంధం విషయంలో గొడవ పడి గ్రామ పెద్దల ముందు నీ సంగతి తెలుస్తానని చెప్పడంతో ఇద్దరు ముద్దాయిలు సిద్దయ్యను రాయితి కొట్టి ప్రాణాలు ఉండగానే కేసికేనాల్‌లో పడివేసిన్నట్లు పోలీసు విచారణలో తెలిందని గుర్తు చేశారు. భార్య శివమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ కుమార్‌రెడ్డిలు కేసును వేగవంతంగా విచారణ చేపట్టడం ప్రారంభించారని తెలిపారు. ఈనెల 17వతేదిన కొర్రప్రోలూరు హెడ్ కేసికేనాల్ వద్ద నీలలో సిద్దయ్య శవం తేలిన్నట్లు పోలీసులు గుర్తించామన్నారు. నమ్మిన స్నేహితుని ప్రాణాలు తీయడంతో సోమవారం బానుముక్కల టర్నింగ్ సమీపంలో ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన్నట్లు వెల్లడించారు. ఈ కేసును వేగవంతంగా పూర్తి చేసినందుకు సిఐ, ఎస్ఐ, ఏఎస్ఐ ఏసన్న, కానిస్టేబుల్ ఖాజా, టవేశ్వరుడు, రామనాయుడు, రసూల్‌లను డిఎస్పీ అభినందించారు.

# వంద రోజుల్లోనే ప్రజలకు చేరువైన ప్రభుత్వం

**నందికొట్కూరు,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త:** వంద రోజుల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కొన్నింటిని వెంటనే అమలు చేస్తు మిగిలిన వాటిపై దృష్టిసారించి ప్రజలకు చేరువైన కూటమి ప్రభుత్వం అని టిడిపి నాయకులు తెలిపారు. సోమవారం పట్టణంలోని సి.యస్.ఐ. పాలెంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలను పూర్తిస్థాయిలో ప్రణాళికలు తయారు చేసి ప్రతి అర్హునికి పథకాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జయన్న, ధర్మా,గిరిబాబు, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీతోనే సంక్షేమ పథకాలు సాధ్యం..

:- ప్రజలు మెచ్చిన ప్రభుత్వానికి వందరోజులు
:- నంచర్లలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

**చిప్పగిరి,సెప్టెంబరు 23,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి,సంక్షేమ పథకాలు సాధ్యమని నంచర్ల మాజీ ఎంపిటిసి సభ్యులు,టిడిపి సీనియర్ నాయకులు శివలింగ పేర్కొన్నారు. సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నంచర్ల గ్రామంలో సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పనితీరు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు మంచి ప్రభుత్వం అని పేర్కొంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూరురోజుల పాలన సందర్భంగా పరిపాలన ప్రజలు నచ్చిమెచ్చే విధంగా చేసినందుకు చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఆలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్ ఆదేశాల మేరకు ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వందరోజులు ప్రజలకు నెరవేర్చిన హామీలను, ఎలక్షన్‌ల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నందుకు ప్రజలు ఇది మంచి ప్రభుత్వం అని అంటున్నారన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకి ఏమి పథకాలు ఇస్తున్నామని వివరించి కరపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో నంచర్ల కూటమి నాయకులు సంజీవ రాయుడు,సంజప్పా,హనుమంతు,కురువ మల్లికార్జున,చంద్ర,రవి,వెంకటప్ప,సురేష్,తిమ్మప్ప,శివ,రాజశేఖర్, గోపి,మస్తాన్,షేక్షావలి,రవితేజ, కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది,మహిళా పోలీస్ గౌరేస్వరిదేవి,ఇంజనీరింగ్ అసిస్టెంట్ భారతి,వెల్ఫేర్ అసిస్టెంట్ సాయి అపర్ణ,ఏఎన్ఎం రాజలక్ష్మి,సర్వేయర్ రజియా,అగ్రికల్చర్ అసిస్టెంట్ అష్రఫ్ భాషా, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

**నందికొట్కూరు,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్‌లను వెంటనే రద్దు చేయాలని, అలాగే కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వి.రఘురాంమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం స్తానిక పటేల్ సెంటర్ నందు రాస్తారోకో నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 44 కార్మిక సంక్షేమ చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మిక హక్కులను హరించడమేనన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు చేయాలని కార్మికులు ఎన్ని పోరాటాలు చేసిన ప్రభుత్వం నియంతృత్తో పోకడలకు పోవడం కార్మికుల హక్కులను హరించడమేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎం.శ్రీనువాసులు, ఏపి మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి రజితమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి విరాళం

**బనగానపల్లె, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు సోమవారం ఆలయ అభివృద్ధి కొరకు నంద్యాల జిల్లా ఇంజేడు గ్రామవాస్తవ్యులు సంకేపల్లి వెంకట చెన్నారెడ్డి వారి కుటుంబ సభ్యులు రూ.30వేలు నగదును ఆలయ కార్యనిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మకు అందజేశారు. దాతలచే ఆలయ వేదపండితులు, అర్చకులు అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి అమ్మవారి తీర్థప్రసాదాలను అందించి దాతలను తగు విధంగా సత్కరించి వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో, హాస్టల్‌లో ఉన్న సమస్యలపై దృష్టిసారించి పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాత కంట్రోల్ రూం నుండి జిల్లా కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి కలెక్టరుకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రంగప్ప అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్నభోజన పథకం అమలు చేయాలని మెడికల్ విద్యను ప్రభుత్వమే కొనసాగించి 107, 108 జీఓలను రద్దుచేయాలని, ఆధోని మెడికల్ కళాశాల పనులు వెంటనే పూర్తిచేసి క్లాసులు ప్రారంభించాలని, రాయలసీమ యూనివర్శిటిలో ఖాలీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులను విడుదల చేసి మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఉన్నత విద్యకు శాపంగా మారిన జీఓనం.77ను తక్షణమే రద్దుచేసి, డిగ్రీలో మెజర్, మైనర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని టీచర్ పోస్టుల విద్యావాలంటరీ ద్వారా భర్తీచేసి 117 జీఓను రద్దుచేయాలన్నారు. కేజీబివి, గురుకులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి పెడింగ్‌లో ఉన్న విద్యాదీవెన, వసతి దీవెన రూ.3 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు అమర్ సాయి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్, కాజా నగర నాయకులు రాజు యువరాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక భద్రత చట్టాలను కాపాడుకునేందుకు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలి

**కోడుమూరు,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** కార్మిక భద్రత చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులంతా పోరాటాలు సాగించేందుకు సిద్ధం కావాలని ఏఐటియుసి మండల కార్యదర్శి ఎం.చిన్నరాముడు పిలుపునిచ్చారు. సోమవారం కార్మిక చట్టాలను పరిరక్షణపై స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర సిపిఐ పార్టీ అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మండల సిపిఐ నాయకులు బి.క్రిష్ణ,బి.రాజు,రాముడులు మాటా్లడారు. దేశంలో బిజెపి ప్రభుత్వ పాలనల్లో కార్మిక రంగంలో పనిచేసే కార్మికులు చట్టబద్ధతను కోల్పోతున్నారన్నారు. కార్మికుల కడుపుకొట్టేందుకు బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. ఈ చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులంతా పోరాటాలు సాగించాలన్నారు. చట్టాల ఏర్పాటుకు ఎందరో త్యాగమూర్తులు ప్రాణాలను పన్నంగా పెట్టి తెచ్చుకున్న చట్టాలను బిజెపి ప్రభుత్వ కాలరాచేందుకు చేసే కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఈ చట్టాలను కాపాడుకునేందుకు కార్మికులంతా ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు సంఘటితంగా ఏకంకావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దూళ్ల భాస్కర్,మునుస్వామి,ఎం.తిమ్మప్ప,సుంకన్న,క్రిష్ణ,మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# పారుమంచాలలో వార్డు సభ్యులు శ్రమదానం

**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 23, ప్రభాతవార్త**

జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామంలో వైకాపా నాయకులు పోచా హేమశేఖరరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పెద్ద బావిలో శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. బావిలో చెత్తా, గడ్డితో పేరుకుని పోవడంతో నీటి సరఫరాకు అడ్డంకిగా మారింది. దీంతో స్పందించిన హేమశేఖరెడ్డి,ఉప సర్పంచ్ చల్లా శేఖరరెడ్డి,వార్డు సభ్యులు జాకీర్ హుసేన్, జనార్ధన్‌రెడ్డి, పాలరాముడు, లోకేశ్వరరెడ్డి,శివుడులు బావిలోకి దిగి నీటిలో పేరుకుపోయిన గడ్డి, చెత్తాను తొలగించి బయటకు తరలించారు. దీంతో నీటి సరఫరాకు అడ్డంకి తొలగిపోవడంతో గ్రామస్థులు వారిని అభినందించారు.

# దేశం గర్వపడే విధంగా కర్నూలు జిల్లా క్రీడాకారిణి

-అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్‌లో నాలుగు పతకాలు సాధించిన రేష్మా



**కర్నూలు హస్పిటల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** దేశం గర్వపడే విధంగా కర్నూలు జిల్లా క్రీడాకారిణి రేష్మా అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ సీనియర్ విభాగంలో నాలుగు పతకాలు సాధించిందని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా అభినందించారు. నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ సీనియర్ విభాగంలో 4 పతకాలు (3 స్వర్ణాలు,1 సిల్వర్) సాధించిన రేష్మాను సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో శాలువ, పుష్పాగుచ్ఛంతో జిల్లా కలెక్టరు సత్కరించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టరు మాట్లాడుతూ నేపాల్ దేశంలో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ 57వ (సీనియర్)విభాగంలో కర్నూలు జిల్లా బ్రహ్మణకొట్కూరుకు చెందిన రేష్మా 4 పతకాలు సాధించడం క్రీడాకారులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించాలని కలెక్టరు ప్రోత్సహించారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని కలెక్టరు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టరు చల్లా కళ్యాణి, డిఎస్డిఓ భూపతిరావు, పవర్ లిఫ్టింగ్ శిక్షకుడు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడలకు కోట పాఠశాల విద్యార్థులు ఎంపిక

**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**

పట్టణంలోని బైరెడ్డి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఉమ్మడి జిల్లా అండర్-17 స్కూల్ గేమ్స్ పెడరేషన్ జిల్లా స్థాయి క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సలీంబాష తెలిపారు. కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయిసెలక్షన్స్‌లో ఫుట్‌బాల్ క్రీడలో తమ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థి చరణ్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడన్నారు. ఈ విద్యార్థి ఈనెల 28వ తేదీ నుంచి పల్నాడు జిల్లా వినుకొండలో జరుగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాడన్నారు. అదేవిధంగా మరో విద్యార్థి ఖాజాహుస్సేన్ కూడా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్‌ను ప్రధానోపాధ్యాయుడితో పాటు పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డితో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

# నేడే పొలం బడి పిలుస్తుంది ప్రోగ్రాం ప్రారంభం

**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 23, ప్రభాతవార్త**

జూపాడుబంగ్లా మండలంలో నేటి నుంచి (మంగళవారం) పొలం బడి పిలుస్తుంది కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు ఏఓ కృష్ణారెడ్డి సోమవారం విలేకర్లకు తెలిపారు. 25 తేదిన తంగడంచ స్టేట్ సీడ్ ఫారంలో జరిగే పొలంబడి పిలుస్తుంది కార్యక్రమంలో జె డిఎ కృపాదాసు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# ఉర్దూ యూనివర్శిటిలో స్వచ్ఛత హి సేవా ప్రతిజ్ఞ

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈనెల 17వ తేది నుండి అక్టోబర్ 2వ తేది వరకు స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉర్దూ యూనివర్శిటిలో స్వచ్ఛత హి సేవా ప్రతిజ్ఞను విద్యార్థులు సిబ్బంది చేశారు. ఈసందర్భంగా యూనివర్శిటి ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంచార్జీ ప్రిన్సిపాల్ డా.ఎస్ మహబూబ్ బాషా హాజరయి మాటా్లడారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా.వెంకటప్ప, డా.పాల్ కృపాకర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.




# బిసి బాలికల వసతిగృహా వార్డెన్‌కు ఘనసన్మానం

**వెల్దుర్తి, సెప్టెంబర్23, ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణంలోని బిసి బాలికల వసతిగృహా వార్డెన్ శైలజకు సోమవారం హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వసతిగృహా విద్యార్థినీల చేతుల మీదుగా ఆయన వార్డెన్ శైలజకు శాలువ,పూలమాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హారిసింహానాయుడు మాట్లాడుతూ 78వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా రాష్ట్ర మంత్రి టిజి.భరత్,జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష,జిల్లా ఎస్పీ బింధుమాధవ్ చేతుల మీదుగా ఉత్తమ వసతిగృహా సంక్షమ అధికారిణిగా వెల్దుర్తి బిసి బాలికల వసతిగృహా సంక్షేమ అధికారిణి శైలజకు అవార్డు రావడం సంతోషకర విషయమన్నారు. ఆ వసతిగృహాంలో చదువుకునే విద్యార్థినీల సంక్షేమం కోసం,వారికి మౌలికవసతుల కల్పనకై అహర్నిశలు ఆమె పాటుపడుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛందసంస్థలు,పూర్వపువిద్యార్థుల సహాకారంతో వసతిగృహాంలో అభివృద్ధి పనులు చేయించిన ఘనత ఆమెకు దక్కుతుందన్నారు. విద్యార్థినీలను ఆమె సొంత పిల్లలుగా చూసుకుం టుందన్నారు. వసతిగృహా సమస్యలపై స్పందించి సహకరించిన హెల్పింగ్‌హ్యాండ్స్‌కు,హిందీ పండిట్ గఫూర్‌కు,1989-90 పదోతరగతి పూర్వపువిద్యార్థులకు వార్డెన్ శైలజ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్‌హ్యాండ్స్ అధ్యక్షులు హరిసింహానాయుడు,హిందీ పండిట్ గఫూర్,సొసైటీ సభ్యులు ఖాజాహుస్సేన్,వైద్యం రామానాయుడు, నరసింహచౌదరి,, మహానంది, మహేష్,విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పొలం పిలుస్తోంది కార్యక్రమం : ఏఓ

**అవుకు, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:**

అవుకు మండలంలో నేటి నుండి పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హాక్ తెలిపారు. మండలంలో ప్రతి మంగళవారం, బుధవారం రెండు గ్రామాల చొప్పున వ్యవసాయ అధికారులు మరియు అనుబంధ శాఖలు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా రైతుల పొలాలను సందర్శించి రైతులతో సమావేశం ఏర్పాటు చేసుకొని సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించడానికి మెరుగైన యాజమాన్య పద్దతులతో పాటు నూతన సాగువిధానాన్ని జతచేయడం చాల అవసరమని ఆయన తెలిపారు. ఈకార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

- టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధ్యమవుతుంది ; ఎమ్మెల్యే



**గడివేముల, సెప్టెంబర్23, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని బిలకల గూడూరు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు కావడంతో సోమవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా గడివేముల నుంచి బిలకలగూడూరు రోడ్డు గుంతలమయంగా ఉండడంతో టీడీపీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, రూ.11 లక్షలతో నూతనంగా రోడ్డు వేయడానికి ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే రోడ్డు నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి సాధ్యమవుతుంన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, బిలకలగూడూరు మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, ఎస్.ఎ.రఫిక్, మైనారీ నాయకులు నజీర్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన సంప్రదాయా విభూతిధారణను విస్తరింపజేయండి...!

: ప్రవేటు వ్యక్తుల విభూతిధారణను నిలువరించండి

**శ్రీశైలంప్రాజెక్టు,సెప్టెంబర్23,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివస్తుంటారు. ఆద్యాత్మిక క్షే త్రంగా విరాజిల్లుతున్న శ్రీశైలక్షేత్రంలో సనాతన సంప్రదాయా విభూతిధారణను అయా ప్రదేశాలల్లో మరింతగా విస్తరింపజేయాలని మల్లన్న భక్తులు కోరుతున్నారు. మన సంస్కృతి సంప్రదాయలపై భక్తులందరికి మరింత అవగాహన కల్పించాలనే సంకల్పంతో ఈ విభూతిధారణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. మన శాస్త్రాలలో విభూతి మహిమ ఎంతో విశేషంగా చెప్పబడుతుంది. ఆలయ ప్రవేశం చేసే వారందరు తప్పనిసరిగా నుదుట బొట్టును ధరించే వీలుగా ఈ విభూతిధారణను ఆలయ ఈఓ దంతులూరి పెద్దిరాజు తిరిగి పునప్రారంభించారు. విభూతి పవిత్రతను కలిగిస్తుందని, అరిష్టాలన్నింటిని తొలగించి సకల శుభాలను కలిగిస్తుందని చెప్పబడుతోంది. ఈ విభూతిధారణ అనేది క్షేత్రంలో అయా కూడళ్ల వద్ద ప్రవేటు వ్యక్తులు వ్యాపారంగా మార్చుకొని సొమ్ము చేసుకుంటున్నారు. వ్యాపారంగా మార్చుకున్న విభూతిధారణను చేసే ప్రవేటు వ్యక్తులపై చర్యలు తీసుకొని వారిని నిలువరించి దేవస్థానమే మల్లన్న శివసేవకుల సంఖ్యాను పెంచి దైవదర్శనంకు భక్తులు వెళ్లే అయా కూడళ్ల వద్ద భక్తులకు విభూతిధారణ చేసే విధంగా దేవస్థానం చర్యలు చెప్పట్టలని భక్తులు కొరుతున్నారు.

# మార్కెట్‌లో చోటు కల్పించాలి

**నందికొట్కూరు,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఆకు కూరలు, కూరగాయలు(ఆర్గానిక్) అమ్ముకునేందుకు రైతులకు సంత మార్కెట్ నందు స్థలం కేటాయించాలని ఏపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రైతులు సోమవారం తహాసిల్దార్ కార్యాలయం ముందు అరుగుపై పెట్టుకొని అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఏపి రైతు సంఘం జిల్లా నాయకులు పి.వెంకటేశ్వర్లు మహిళ రైతులు ఎలాంటి మందులు లేకుండా ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలను అమ్ముకుంటున్న స్థలాన్ని ఆయన సందర్శించి మంచి ఆరోగ్యం కలిగించే కూరగాయలు అమ్ముకునేందుకు స్థలం లేకపోవడం శోచనీయమని ఇప్పటికైన అధికారులు స్పందించి వారికి మార్కెట్‌లో చోటు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజినవేముల యూనిట్ ఐసిఆర్‌పిఎస్ జ్యోతి, పరిమళమ్మ, పుష్పావతి, వెంకటరమణ, ఎం.శివన్న, సరిత, జ్యోతి, రమేష్ పాల్గొన్నారు.

# గర్ల్స్ కళాశాల దగ్గరలోనే హాస్టల్ ఏర్పాటు చేయాలి

**ఆదోని, సెప్టెంబరు 23, ప్రభాతవార్త**

పట్టణంలోని గర్ల్స్ కళాశాలకు దగ్గరలోనే హాస్టల్ భవనం ఏర్పాటు చేయాలని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్ అన్నారు. సోమవారం డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ గర్ల్స్ కళాశాల నుండి విద్యార్థులు హాస్టల్‌కు వెళ్లాలంటే దాదాపుగా రావడానికి,వెళ్లడానికి 3కి.మీలు అవుతుందన్నారు. కావున గర్ల్స్ కళాశాలకు దగ్గరలోనే హాస్టల్ భవనం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి నవీన్,వరుణ్‌తేజ్,కిరణ్,విక్రమ్ తదితరులున్నారు.

# సంక్షోభంలోనూ ప్రజలకు సంక్షేమ ఫలాలు

**తుగ్గలి, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :**

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వ ధ్యేయమని,సంక్షోభంలోనూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని శభాష్‌పురం గ్రామ పంచాయతీ టిడిపి నాయకులు తలారి శ్రీనివాసులు,జిజిరాల్ల సోమశేఖర్‌గౌడ్, గంగసాని మోహన్‌లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని శభాష్‌పురం,జిజిరాళ్ల గ్రామాలలో పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు ఆయా శాఖల అధికారులతో కలిసి ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లను ఇళ్లకు అంటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆర్థికంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. ఇది పని చేసే ప్రభుత్వం..ప్రజల ప్రభుత్వం..అని అధికారంలోకి వచ్చిన 100రోజుల్లోనే ప్రజలకు అర్థమైపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో గంగసాని ఆదినారాయణ,గోరంట్ల హనుమంతు,పంచాయతీ సెక్రటరీతో పాటు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల శ్రమను దోపిడీ చేసి నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

**దేవనకొండ,సెప్టెంబరు 23,ప్రభాతవార్త :** కార్మికుల శ్రమను దోపిడీ చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని,డాక్టర్ స్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్,ఏఐటియుసి జిల్లా నాయకులు ఎం నరసారావులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపులో భాగంగా సోమవారం బ్లాక్‌డే ప్రకటించి నిరసనలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా సోమవారం మండల కేంద్రమైన దేవనకొండ నందు స్థానిక గాంధీ విగ్రహం ఎదుట ఉమ్మడి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిఐటియు మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కేంద్రంలో వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల సంపద అయిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ ఆదానీ,అంబానీలాంటి కార్పొరేటర్లకు మన దేశ సంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు హయ్యర్ పెన్షన్ విధానాన్ని చెల్లించాలన్నారు. వివిధ స్కీంలలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి,సిఐటియు,రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు యూసుఫ్,కృష్ణ,భాస్కర్, వీరాంజనేయులు, రామాంజి,శ్రీనివాసులు,మద్దిలేటి,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# 25న టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ దేవనకొండకు రాక

**దేవనకొండ, సెప్టెంబరు 23, ప్రభాతవార్త**

ఈ నెల 25వ తేదీన మండల కేంద్రమైన దేవనకొండకు ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ వీరభద్రగౌడ్ వస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ సోమవారం ప్రభాతవార్తకు తెలిపారు. 25న దేవనకొండలో జరిగే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఆలూరు తెదేపా ఇంచార్జ వీరభద్రగౌడ్ పాల్గొంటారన్నారు. కావున దేవనకొండ మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,మాజీ సర్పంచ్‌లు,మాజీ ఎంపిటిసిలు,మాజీ ఎంపిపిలు,మాజీ జడ్‌పిటిసిలు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,జనసేన,బిజెపి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# నేడు పొలం పిలుస్తుంది కార్యక్రమం

**హొళగుంద,సెప్టెంబరు 23,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో నేడు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి లోకదల్ ఆనంద్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు,రైతన్నలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గ్రామ అభివృద్ధే తమ లక్ష్యం..!

:- సర్పంచ్ కురువ చాముండేశ్వరి

**తుగ్గలి,సెప్టెంబరు 23,ప్రభాతవార్త :** ఎల్లార్తి గ్రామ అభివృద్దే తమ లక్ష్యమని సర్పంచ్ కురువ చాముండేశ్వరి,యువనేత దర్గప్ప,ఎస్‌కె గిరిలు అన్నారు. సోమవారం ఎల్లార్తి షేక్షావలి,షాషావలి ఉరుసు సందర్భంగా వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బంది లేకుండ బోరుకు మరమత్తులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బోరు ద్వారా నీరు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాయన్నారు. అలాగే బస్టాండ్ నుండి దర్గా వరకు గ్రావెల్‌ను వేసి చదును చేయించినట్లు తెలిపారు. అలాగే రాబోయే మూడురోజుల్లో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి భక్తులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడతామన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక అండ

**తుగ్గలి,సెప్టెంబరు 23,ప్రభాతవార్త :** తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలసి ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని బృందంగా ఏర్పడి చేయిచేయి కలిపి చేతనైనంత సహాయాన్ని చేయాలని నిర్ణయించుకున్నారు. నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి భార్యకు అందచేశారు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామానికి చెందిన సుధాకర్ ఇటీవల కిడ్నీల వ్యాధితో మృతిచెందాడు. అతడు పదో తరగతి 2003వ సంవత్సరంలో తుగ్గలి హైస్కూల్‌లో చదివాడు. బాల్య మిత్రులంతా కలిసి మృతుని కుటుంబానికి సహాయం చేయాలనే సంకల్పంతో రూ.60వేలు సేకరించారు. ఈ నగదును సోమవారం స్నేహితుడి భార్యకు అందచేశారు. బాల్య మిత్రులు సెంట్రింగ్ బ్రహ్మయ్య,బేల్దారి రాము, జిలాన్,నాగేంద్ర,తిప్పన్న, మస్తాన్,రంగస్వామి,నాగన్న,పురుషోత్తం,వెంకటేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# పట్టణ స్వచ్ఛతే లక్ష్యంగా పని చేయాలి

**నందికొట్కూరు,సెప్టెంబర్ 23,ప్రభాతవార్త:** పారిశుధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛతే లక్ష్యంగా పని చేయాలని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కమీషనర్ బేబి తెలిపారు. సోమవారం స్తానిక జైకిసాన్ పార్కులో స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి పదేళ్ళు పూర్తి అయిన సంధర్భంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా మున్సిపల్ కమీషనర్ బేబి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా ద్వారా ఉచితంగా వైద్య సేవలు అంధించడం జరుగగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు దుశ్శాలువలు కప్పి పూల మాలలతో సత్కరించారు. ప్రభుత్వ ఆస్పత్రి జనరల్ ఫిజిషియన్ డాక్టర్.భరత్‌కుమార్, డా.సాయిసుధ, డా.శ్వేత, డా.దినేష్, స్టాఫ్ నర్స్ భువనేశ్వరి, కౌన్సిలర్లు అబ్దుల్ హామీద్, లాలు ప్రసాద్, చాంద్‌బాష, అబ్దుల్ రవూఫ్, ఎ.ఎన్.ఎం.లు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# చెత్త ఇక సంపదే..



**తుగ్గలి,సెప్టెంబరు 23,ప్రభాతవార్త :** చెత్త ఇక నుండి సంపదేనని బొందిమడుగుల సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్ యాదవ్,తెలుగు యువత మండల అధ్యక్షుడు గిరిగెట్ల సత్యప్రకాష్‌లు అన్నారు. సోమవారం టిడిపి పార్టీ ప్రభుత్వ హయాంలో చేసిన చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాలను పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు ఆ గ్రామ సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు వేరువేరుగా మాట్లాడుతూ చెత్త నుండి సంపదను సృష్టించే షెడ్లను తిరిగి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన చెత్త సంపద కేంద్రాల నుండి చెత్త సేకరణ వైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. ఈ కార్యక్రమంలో బొందిమడుగుల సర్పంచ్ చౌడప్ప,పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు,వీరేంద్ర నాగప్ప,రమణయ్య,బుగ్గన రామాంజనేయులు,గిరిగెట్లలో సర్పంచ్ గౌరవ సలహాదారుడు మధుబాబు,మాజీ సర్పంచ్ లింగయ్య,బలరాముడు,మల్లీ,సీనియర్ మేటి మదీన్‌లతో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ జీవితం ప్రజాసేవకే అంకితం**
**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక 15వ వార్డు బుధవారపేటలోని మారెమ్మగుడి సమీపంలోని సచివాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన " ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు హామీలను అమలు చేయడం జరిగిందని ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో అద్భుతమైన విజయాలు సాధించిందన్నారు. " ఇది మంచి ప్రభుత్వం" కార్య క్రమంలో భాగంగా బుధవారపేటలో వార్డు సభను నిర్వహించుకుంటున్నామని మంత్రి అన్నారు. గతంలో ఈవార్డు పర్యటన చేసినప్పుడు హంద్రి పక్కనున్న గృహాలకు పొజిసిన్ సర్టిఫికెట్ కావాలని ఈవార్డు ప్రజలు తన దృష్టికి తెచ్చారని వీటిని త్వరలో అందజేస్తామని మంత్రి తెలిపారు. వార్డు పర్యటనలో కొంత మంది మాకు పెన్షన్లు తొలగించారని తన దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని పరిశీలించి అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందికి మంత్రి ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పరిశ్రమలు నెలకొల్పడానికి ఎంతో మంది పారిశ్రామిక వేత్తలు వస్తున్నారన్నారు. ప్రతినెల 1న ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల మంచి కొరకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టిందని ఈ 100 రోజుల్లో ప్రజలు మెచ్చిన కొన్ని కార్యక్రమాలు అనగా పెన్షన్లు పెంచి ప్రతినెల 1న అందజేస్తుందని, మెగా డిఎస్సీ ద్వారా 16,347 మంది ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా రూ.5లకే ఆకలితీర్చేఅన్న క్యాంటీన్ల పునరుద్దరించడం గొప్ప కార్యక్రమం అన్నారు. అందులో



కర్నూలు నగరంలో 5 అన్నక్యాంటీన్లు ఉన్నాయని తద్వారా రూ.5లకే పేదలకు భోజనం లభిస్తుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత చాల ముఖ్యమన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారన్నారు. జిల్లాకు సంబంధించి ఒక విజన్ తయారుచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శివమ్మ, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్, సోమిశెట్టి నవీన్, నాయకులు పామన్న, అబ్బాస్, రామాంజనేయులు, జేమ్స్,ముంతాజ్, రాజ్యలక్ష్మి, జూటూరు రవి, కిశోర్, గున్నా మార్క్, తిమోతి, పాల్‌రాజ్, రాజు, వార్డు నాయకులు, బూత్ ఇంచార్జీలు, నగర పాలక కార్పొరేటర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీల పరిష్కారంలో... గడువు దాటకూడదు

**- సిఎంఓ నుంచి వచ్చిన ఫిర్యాదులను వారంలోపు పరిష్కరించాలి : జిల్లా కలెక్టరు**

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త:** ప్రజా ఫిర్యాదులకు సంబంధించి ఏ ఒక్క ధరఖాస్తు కూడ పరిష్కారంలో గడువు దాటకూడదని సిఎంఓ నుంచి వచ్చే ఫిర్యాదులను వారంలోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టరు పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజాసమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్-పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టరు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టరు ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ఆదోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఒక ధరఖాస్తు పరిష్కారంలో గడువు దాటిందని గడువులోపు పరిష్కరించకపోతే చర్యలు తీసుకుంటామని కలెక్టరు స్పష్టం చేశారు. అదేవిధంగా ఫిర్యాదులు రీ ఓపెన్ కాకుండా నాణ్యతతో ధరఖాస్తులు పరిష్కరించాలని కలెక్టరు ఆదేశించారు. రీ ఓపెన్‌కు సంబంధించి ఆదోని సబ్‌కలెక్టరు, పత్తికొండ ఆర్డీఓ కార్యాలయాల్లో 4, ఆదోని ఎంపీడిఓ కార్యాలయంలో 2, పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించాలని అదేవిధంగా పోలీస్‌శాఖలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్‌కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టరు కార్యాలయంలో 7, విద్యాశాఖలో 6, ఉపాధి కల్పన శాఖలో 1, బిసి సంక్షేమశాఖలో



1, పౌర సరఫరాల శాఖలో 3, గురుకులం కో-ఆర్డినేటర్ వ్యవసాయశాఖలో ఒక్కొక్క దరఖాస్తు పెండింగ్‌లో ఉన్నాయని వీటిని వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్‌కు సంబంధించి ఉన్నత స్థాయిలో సమీక్ష జరుగుతోందని, అధికారులు అప్రమత్తంగా ఉండి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్‌పై నివేదికను డిఆర్‌ఓకు అందజేయాలని జిల్లా కలెక్టరు తెలిపారు. సమావేశంలో అసిస్టెంట్ ట్రైని కలెక్టరు చల్లా కళ్యాణి, ఇంచార్జీ డిఆర్‌ఓ చిరంజీవి, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు

**- భూమా అఖిల ప్రియ**



**నంద్యాల, సెప్టెంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి**

వైసిపిలో రాష్ట్రంలోనపి అన్ని వ్యవస్థలను నిర్వీర్యము చేశారని ఆళ్లగడ్డ ఎంఎల్ఏ భూమి అఖిల ప్రియ తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార ్యక్రమము ఆళ్లగడ్డ నియోజక వర్గంలోని శిరువెల్లలో సోమవారము నిర్వహించారు. ఇందులో ఎంఎల్ఏ భూమా అఖిల ప్రియ పాల్గొన్నారు. ఈసందర్భముగా అమె మాట్లాడుతూ ఈ 100 రోజుల పాలనలో యన్‌డిఏ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్కన నిర్ణయాలు అబివృద్ధి కార ్యక్రమాలు సాదించిన ప్రగతిని అమె వివరిస్తు ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉ8ంటూ ప్రజల సంక్షేమమే ప్రదాన లక్ష్యంగా పని చేస్తున్నామని అమె చెప్పారు. నియోజక వర్గంలో కూటమి నాయకుల సహకారముతో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు వింటూ వాటిని తక్షణమే పరిస్కారము చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మరలా రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసేందుకు సియం చంద్రబాబు నాయుడు ఎంతో శ్రమిస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి డిప్యుటి సియం పవన్‌కళ్యాన్ నాయకత్వంలో రాబొయే రోజులో ప్రజలకు మరింత సుబ్బీక్షమైన పాలనను అందిస్తామన్నారు. అనంతరము ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్‌లను ప్రతి ఇంటికి వెల్లి ఇచ్చి సమస్యలను అడిగితెలుసుకుంటు ముందుకుసాగారు. ఇందులో చాల మందికి ఇళ్లు లేవని చదువు వసతి సరిగా లేదని కాలువలు రోడ్డు ఇలా ఎన్నో సమస్యలతో శిరువెల్లలో అనేక ఇబ్బందులెదుర్కొంటున్నామని ఎఎల్ఏ దృష్టికి తీసుకుని వెల్లారు. ప్రజలు ఎంతో నమ్మకముతో మమ్ములిని గెలిపించారు. మీ నమ్మకాన్ని వమ్ము చేయము మీకు సేవకులుగా పని చేస్తాం గత ప్రభుత్వం సర్పంచులుగా గెలిచిన కూడా సొంత గ్రామాలోనే బిక్ష మెత్తుకునే పరిస్థితి తెచ్చారని ఈ జగన్ మోహన్‌రెడ్డి వారి నిదులలను కూడా మింగాడని అన్నారు. కాని నేడు కోట్ల రూపాయలను రోడ్ల కోసం చంద్రబాబునాయుడు ఖర్చు చేస్తున్నారని చెప్పారు ఈకార్యక్రమంలో వరద బాదితులకు పొదుపు మహిలలు రూ 4లక్షల యెక్కును సియం రిలీఫ్‌కు అందించారు

## వికలాంగుకు మూడు చక్రాల సైకిల్ పంపిణి



**నంద్యాల,సెప్టెంబర్ 223,ప్రభాతవార్త:**

ఇటీవల నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వికలాంగులలైన బండి ఆత్మకూరుకు చెందిన రమణారనెడ్డి, విట్నాల గ్రామానికి చెందిన వేణుగోపాల్‌కు మం.జూరు అయిన మూడు చక్రాల సైకిళ్ళను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా పంపిణి చేశారు.

## సబ్ కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ కమీషనర్ కృష్ణ



**ఆదోని,సెప్టెంబరు 23,ప్రభాతవార్త**

ఆదోని నూతన మున్సిపల్ కమీషనర్‌గా భాద్యతలు చేపట్టిన కె కృష్ణ సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా గ్రామీణ నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ సబ్ కలెక్టర్ చాంబర్ నందు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ను కలిశారు.

## కర్ణాటక మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతాం ; సీఐ

**- 51 బాక్సుల కర్ణాటక మద్యం పట్టివేత...**

**ఆదోనిటౌన్, సెప్టెంబర్23, ప్రభాతవార్త;**

ఆదోని త్రీటౌన్ పరిదిలోని టెలికాం నగర్‌లో భారీ మొత్తం కర్ణాటక మద్యం పట్టుకున్నట్లు సీఐ రామలింగయ్య సోమవారం విలేకరులకు తెలిపారు. ముద్దాయి సయ్యద్ నూర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారన్నారు. వారి వద్ద నుంచి 51 బాక్సుల కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ రూ.2 లక్షల వరకు ఉంటుందన్నారు. కర్ణాటక మద్యం సరఫరా చేసే వారు ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. కర్ణాటక మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్‌లో కాదు .. గ్రౌండ్‌లో క్రీడలు అడండి : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

**: ఘనంగా ప్రారంభమైన మండలస్థాయి స్కూల్ గేమ్స్**

**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :** సెల్‌ఫోన్‌లో కాదు, గ్రౌండ్‌లో క్రీడలు అడండని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య విద్యార్థులకు సూచించారు. మండలంలోని దామగట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మీట్ కమ్ సెలక్షన్స్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ప్రారంభించారు. క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జయసూర్య మాట్లాడుతూ కాలానుగుణంగా వస్తున్న మార్పులతో విద్యార్థులు క్రీడలకు దూరం అవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు అయితే క్రీడలు అనే విషయాన్నే మరచిపోయి ఉంటారని, ప్రభుత్వ పాఠశాలల్లోనే అంతో ఇంతో విద్యార్థులు క్రీడల్లో పాల్గొంటున్నారన్నారు. మండల స్థాయిలో కూడా మ్యాట్ వేసి కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న తెదేపా వ్యవస్థాపకుడు నందమూరి ఎన్.టి. రామారావు ఇచ్చిన స్పూర్తితో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యం కల్పిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. గ్రామీణ క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించేలా వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. అనంతరం క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు కబడ్డీ క్రీడను ఎమ్మెల్యే జయసూర్య అడి క్రీడాకారుల్లో ఉత్సాహం



నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డి, టీడీపీ నాయకుడు మాండ్ర సురేంద్రనాథ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సుభాన్, సర ్పంచ్ సుశీలమ్మ, ఎంపిటిసి తిప్పారెడ్డి, సీఐ సుబ్రహ్మణ్యం, మండల ఎస్జీఎఫ్ కో-అర్డినేటర్ వీరన్న, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనాథ్, రవికుమార్, రామకృష్ణ, డోరతి, పద్మలత, జెసింత, విజయకుమారి, రాజేశ్వరి, సరస్వతి, శ్రీధర్‌కుమార్, రాగన్న, జూడో కోచ్ శాంతరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సాంప్రదాయాన్ని దిగజారుస్తున్న ముఖ్యమంత్రి

**- తిరుమల లడ్డులో కల్తీ ఉంటే వాసన వస్తుంది..?**
**- హామీలను అడుగుతారని లడ్డు పేరుతో ప్రజలను పక్కదోవ**
**- ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆరోపణ**



**చిప్పగిరి,సెప్టెంబరు 23,ప్రభాతవార్త**

భారతదేశంలో హిందూ సాంప్రదాయానికి ఎప్పటి నుండో ఎంతో ప్రాధాన్యత ఉందని, ఇలాంటి తరుణంలో హిందూ సంప్రదాయాన్ని దిగజార్చేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవహరిస్తున్నాడని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఆరోపించారు. సోమవారం చిప్పగిరిలో తన నివాస గృహంలో విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ దేశంలో తిరుమల తిరుపతికి ఒక ప్రత్యేక సంప్రదాయం ఉందని అయితే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తిరుమల లడ్డును రాజకీయం చేస్తూ ఉంటే పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగుతున్నట్లు ఉంది అన్న చందంగా చంద్రబాబు తీరు ఉందని ఎమ్మెల్యే ఎద్దేవ చేశారు. తిరుపతి లడ్డూలో నెయ్యి కల్తీ ఉంటే 24గంటల్లో దుర్వాసన వస్తుందని పేర్కొన్నారు. ఇటీవల కర్ణాటక శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని యావత్ ప్రపంచానికి బహిర్గతం చేసినట్లు కూడా వివరించారు. అయినా ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేయకుండ వందరోజులు ప్రజల్లోకి వెళ్లాలి ప్రజలు పథకాలను అమలు చేయలేదు అని అడుగుతారని తిరుపతి లడ్డు రాజకీయం చేస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని ఈ విషయం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డిపై ఆరోపణలు విడిచి అభివృద్ధి చేసి చూపించండి అని అన్నారు. తల్లికి వందనం,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఉచిత గ్యాస్ సిలిండర్లు హామీలు ఏమి నెరవేర్చారన్నారు. గ్రామాల్లోకి ఇది మంచి ప్రభుత్వం అంటూ వెళ్లినప్పుడు వాటి గురించి కూడా కాస్త ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రజలను నమ్మబలికే మోసపూరిత వాగ్దానాలను చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మరిచి జగన్ జపం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సిఎం చంద్రబాబు సూపర్‌సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య,మాజీ సొసైటీ బ్యాంకు చైర్మన్ దేగులపాడు మల్లికార్జున పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే తెదేపా ధ్యేయం

**:- తెదేపా సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు**



**ఆదోని,సెప్టెంబరు 23,ప్రభాతవార్త**

రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని తెదేపా సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు అన్నారు. మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని ఇస్వి,జాలిమంచి గ్రామాల్లో గ్రామ సభ,ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ,సచివాలయ ఉద్యోగులు,సర్పంచ్ తిక్కమ్మలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ వందరోజుల్లో ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. గ్రామ స్థాయిలో ప్రతి సామాన్యుడి నుండి ఆల్ ఇండియా సర్వీస్ ఉద్యోగస్తుల వరకు చంద్రబాబును సిఎం చేయాలనే సంకల్పంతో ప్రతిఒక్కరు ఎన్‌డిఏ కూటమికి అధికారం అందచేశారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబునాయుడు పించన్ల పెంపు,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట రద్దు,అన్నా క్యాంటీన్లు పున:ప్రారంభం తదితర హామీలను నెరవేర్చారన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు కూడా త్వరలోనే నెరవేరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగస్వామి, రామస్వామి,దేవేంద్రప్ప, శివప్ప,రంగన్న, శ్రీనివాస్‌చౌదరి,మాభాష,పీరా,బసవరాజు,అయ్యన్న,సయ్యద్,నాగప్ప, నాగరాజు, మురళీ,విరుపాక్షి,గ్రామ నాయకులు గోవిందు,బంగారయ్య,హుసేని, శరణప్ప, రామాంజిని, రంగస్వామి, రమేష్, వీరేష్, నరహరరెడ్డి, మల్లికార్జున పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి

**- వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి**

**బనగానపల్లె, సెప్టెంబర్23, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వారంలో ప్రతి మంగళవారం, బుధవారాల్లో నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ మండలస్థాయిలోని వివిధ గ్రామాల్లో రోజు రెండు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. మండలస్థాయిలోని వ్యవసాయశాఖ మరియు అనుంబంధశాఖల అధికారులు మరియు శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు వివిధ పంటల పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి రైతుల యొక్క పెట్టుబడిని తగ్గించి నాణ్యమైన అధిక దిగుబడిని సాధించుటలో తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా వ్యవసాయశాఖ మరియు అనుబంధ శాఖలచే అమలవుతున్న వివిధ పథకాల పై అవగాహన కల్పించి రైతులు వ్యవసాయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధిగమించి పూర్తిస్థాయిలో ఎటువంటి పరిస్థితుల్లోను నష్టపోకుండా అధిక దిగుబడులు సాధించడానికి తోడ్పాటు అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్ర మాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో సుబ్బారెడ్డి సూచించారు.

## చట్టాల గురించి తెలుసుకోవాలి

**- బాగా చదువుకుని లక్ష్యాలను సాధించాలి ; సీఐలు**



**ఆదోనిటౌన్, సెప్టెంబర్23, ప్రభాతవార్త;**

చట్టాలపై విద్యార్థినీలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని టూటౌన్ సీఐ సూర్యమోహనరావు, ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు సూచించారు. ఈ మేరకు సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో డీయస్పీ సోమన్న ఆదేశాల మేరకు విద్యార్థినీలకు అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమాజంలో ఆడవారిపై జరుగుతున్న నేరాలు, స్కూలు, కాలేజీల్లో జరుగుతున్న ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌ల గురించి వివరించారు. సైబర్‌నేరాలకు గురికావొద్దని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఎవరైనా విద్యార్థినీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. బ్యాడ్ టచ్, గుడ్ టచ్ ఏమిటో తెలుసుకోవాలన్నారు. విద్యార్థినీలు బాగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు.

## ఎంఐజి కాలనీలో ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే



**ఆదోని,సెప్టెంబరు 23,ప్రభాతవార్త**

పట్టణంలోని ఎంఐజి కాలనీ నందు పార్కులో సోమవారం ఇది మంచి ప్రభుత్వం ఎందుకంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి మాజీ ఇంచార్జ్,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. మొదటి వందరోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వమని ప్రజలచేత అనిపించుకుంటుందన్నారు. మెగా డిఎస్‌పితో 16,437ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టడం,175 అన్నాక్యాంటీన్లు పున:ప్రారంభం,పించన్లను రూ.1000లు ఒకేసారి పెంచి రూ.4వేలు ఇవ్వడం ఒకటైతే మొదటి నెల ఒక్కొక్కరికి రూ.7వేలు చొప్పున ఒకేరోజు 65.18లక్షల మందికి ఇంటింటికి వెళ్లి రూ.4,448కోట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించారన్నారు. అంతకుముందు ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందచేసి స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత,అసిస్టెంట్ కమీషనర్ అనుపమ,టిడిపి మాజీ జనరల్ సెక్రటరీ భూపాల్‌చౌదరి, రాష్ట్ర కార్యదర్శి బుద్దారెడ్డి,బిజెపి నాయకులు నాగరాజుగౌడ్,జనసేన నాయకులు రేణువర్మ,జనసేన వీరమహిళ రాజేశ్వరి,మాజీ కౌన్సిలర్ మారుతి,ఓంకార్,శ్రీనివాస్ ఆచారి,రాఘవరెడ్డి, భరత్,వీరేష్, చిరంజీవి, బాబురావు, అల్తాఫ్, దేవేంద్ర,సిరాజ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**- కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి**



**కోడుమూరు,సెప్టెంబర్ 23, ప్రభాతవార్త :**

రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి అన్నారు. సోమవారం కోడుమూరు మండలం ప్యాలకుర్తి గ్రామంలో వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనపై నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన రోజు నుంచి ఇప్పటి వరకు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలల్లో ఒక్కొక్కటిని పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు. దీపావళి పండుగ రోజున ఏడాదికి మూడు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నామన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను త్వరలో భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంతే గాక కోడుమూరు నియోజక వర్గంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తప్పనిసరిగా పరిష్కరిస్తానన్నారు. తమ అధినేత డి.విష్ణువర్ధన్‌రెడ్డి చొరవతో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని సారిస్తామన్నారు. కోడుమూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,శాశ్వత మంచి నీటి సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఇంటింటికి ఇది మంచి ప్రభుత్వంపై ముద్రించిన స్టిక్కర్స్‌ను అతికించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో చంద్రశేఖర్,తాహశీల్దార్ వెంకటేశ్వరనాయక్, ఐసిడిఎస్ అధికారి వరలక్ష్మి,స్థానిక టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు, సీతారాముడు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

## ప్రజల చేత మంచి ప్రభుత్వం అనిపించుకున్న కూటమి ప్రభుత్వం..

**- సంక్షేమానికి శత దినోత్సవ పండుగ.. : రాఘవేంద్రరెడ్డి**

**దుద్ది(కోసిగి), సెప్టెంబరు 23, ప్రభాతవార్త**

ప్రజలకు స్వేచ్ఛాయుత పాలన అందిస్తూ కూటమి ప్రభుత్వం ప్రజలచే ఇది మంచి ప్రభుత్వం అని ప్రశంసలు అందుకుంటుదనిమంత్రాలయం నియోజకవర్గ టీడీపి ఇంచార్జీ నల్లగౌను రాఘవేంద్రరెడ్డి అన్నారు..రాష్ట్రంలో టీడీపి, జనసేన, బిజేపిల కూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా కోసిగి మండలంలోని దుద్ది గ్రామంలో 'ఇది మంచిప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామ సర్పంచ్ వరలక్ష్మి అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు.. ఈ గ్రామసభకు ముఖ్య అతిధిగా ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి, జనసేన నాయకులు లక్ష్మన్న, జిల్లా ఉపాధ్యక్షులు ముత్తారెడ్డి, సాగునీటి సంఘంమాజీ అధ్యక్షులు పల్లెపాడు రామిరెడ్డిలో కలసి పాల్గొన్నారు..అంతకు ముందు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ 100 రోజుల్లోకూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కరపత్రాలు అందించి ప్రజల యోగా క్షేమాలను తెలుసుకుంటూనే పథకాలఅమలుపై గ్రామ ప్రజలకు విశదీకరించారు..అనంతరం మండల కన్వీనర్ జ్ఞానేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ఇంచార్జీరాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో మెగా డీఎస్సీ ద్వారా నిరుద్యోగ యువతకు 16,437 ఉద్యోగాలు, సామాజికపింఛన్ ఒకేసారి 4 వేలకు పెంచడం, ఉద్యోగులందరికి 1వ తేదినే జీతాలు ఇవ్వడం, అన్నా క్యాంటిన్‌ల పున:ప్రారంభం, ల్యాండ్‌టైటలింగ్ యాక్టు రద్దులాంటి సంక్షేమ కార్యక్రమాలు తమ కూటమి ప్రభుత్వం 100 రోజుల్లోనే ప్రజలకు చేరవేసిందన్నారు.. ముఖ్యంగా రాష్ట్రంలో సంక్షోభం ఏర్పడినప్పటికి ప్రజలకు సంక్షేమం అందించి వంద రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలచేత కూటమి ప్రభుత్వం, సీఎం చంద్రబాబునాయుడు ప్రశంసలు అందుకున్నారని తెలిపారు.. ప్రభుత్వ పథకాలు పేదలకు అందించడమే తమ లక్ష్యమన్నారు..ఇక ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో అన్ని స్థానిక సంస్థలకు పార్టీలకతీతంగా అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరిగిందని, మరి ముఖ్యంగా వైసీపీ



ప్రభుత్వంలో నిధులు లేక ఇబ్బంది పడిన గ్రామ పంచాయతీలకు తమ ప్రభుత్వం పునర్జీవం పోసిందన్నారు.. గత ఆగస్టు నెలలో ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలోరాష్ట్ర స్థాయిలోని 13.326 గ్రామ పంచాయతీలలో నిర్వహించిన గ్రామసభలకు మంచి గుర్తింపు లభించిందన్నారు.. తహశీల్దార్ నిత్యానంద రాజు, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఏపివో చంద్రశేఖర్, వ్యవసాయాధికారి రాజు, బిజేపి అధ్యక్షులు రాముడు,నాయకులు నాడిగేని అయ్యన్న, వక్రాణి వెంకటేశ్వర్లు, నాడిగేని తాయన్న, దిద్ది అంజినయ్య, మహాదేవ, అరివిలి వీరేష్, పోతుల వీరారెడ్డి, కడదొడ్డి ఈరమ్మ, వందగల్లు మాజీ సర్పంచ్ నరసింహులు, దిద్ది గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..